సాక్షి 24|7
జయశంకర్ భూపాలపల్లి
బుధవారం
30-8-2017

తల్లీబిడ్డకు భరోసా

- ఏటూరునాగారానికి ఎంసీసీహెచ్ మంజూరు
- ఏజెన్సీలో ఇక మాతాశిశు మరణాలకు చెక్
- అందుబాటులోకి రానున్న అధునాతన వైద్యం
- జిల్లా సిగలో మరో కలికితురాయి


సామాజిక ఆస్పత్రిలోని ప్రసూతి వార్డులో బాలింతలు

ఏటూరునాగారం :

ఏజెన్సీ ప్రజలకు పెద్దాస్పత్రిగా పేరుగాంచిన సామాజిక వైద్యశాల ఆవరణలో మరో వైద్య కేంద్రం నిర్మాణం కాబోతోంది. గర్భిణులు, బాలింతలు, శిశువుల ఆరోగ్య సంరక్షణకు మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు కాబోతున్న ఈ వైద్యశాల

- మిగతా 2లో▸

ప్రబలుతున్న వైరల్, మలేరియా జ్వరాలు

- గ్రామాల్లో అందుబాటులో ఉండని పీహెచ్‌సీ సిబ్బంది
- ఎంఆర్ వ్యాక్సిన్ పేరుతో బిజీబిజీ
- ప్రైవేట్ ఆస్పత్రులు, ఆర్‌ఎంపీలను ఆశ్రయిస్తున్న జ్వర పీడితులు

ములుగు ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జ్వరపీడితులు


పడకేసిన మన్యం

భూపాలపల్లి/ములుగు:

మన్యం పడకేసింది.. జ్వరాలతో గజగజ వణుకుతోంది. గత కొద్దిరోజులుగా ఏజెన్సీలో ఎడతెరపి లేని కురుస్తున్న ముసురు, పేరుకుపోయిన చెత్తాచెదారంతో గ్రామాల్లో విజృంభిస్తున్న దోమలు, ఈగలు ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పారిశుద్ధ్యం లోపించడంతో జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. దగ్గు, జలుబుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పీహెచ్‌సీల సిబ్బంది అటువైపు చూడడం లేదు. వైద్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మీజిల్స్, రుబెల్లా టీకాల పంపిణీ కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బంది నిమగ్నం కావడంతో సబ్‌సెంటర్లలో ఏఎన్‌ఎంలు లేక మూతపడి కనిపిస్తున్నాయి.

ఆస్పత్రులు కిటకిట..

జిల్లావ్యాప్తంగా వేలాది మంది ప్రజలు మలేరియా, వైరల్ జ్వరాలతో

- మిగతా 2లో▸

స్లో మిషన్

గడువు దాటినా పూర్తికాని 'భగీరథ' పనులు

- ఐదు నియోజకవర్గాల్లో కొనసాగుతున్న పరిస్థితి
- తొలి ఫలితం అందించిన మెట్రో సెగ్మెంట్
- మిగతా చోట్ల మందగించిన పనులు
- మొదలుకాని డిస్ట్రిబ్యూషన్ లైన్లు

-2లో



గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తాం

భారీ నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు



మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న ప్రహ్లాద్, చిత్రంలో ఎంపీ సీతారాంనాయక్

ములుగు: గోదావరి జలాలతో ములుగు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు అజ్మీరా సీతారాంనాయక్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతులు మంగళవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తలాపున గోదావరి జలాలు ఉన్నా వాటిని వినియోగించుకోలేకపోయామని, ప్రభుత్వం త్వరలోనే ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలను అందిస్తుందని హామీ ఇచ్చారు. వారివెంట నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నారు.

పడకేసిన మన్యం

▶మొదటిపేజీ తరువాయి

బాధపడుతున్నారు. గ్రామాల్లో ఏఎన్‌ఎంలు లేకపోవడం, వైద్య శిబిరాలు నిర్వహించకపోవడంతో వారం రోజులుగా ప్రజలు జిల్లాలోని సివిల్, ఏరియా ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. జిల్లాలోని ఏటూరునాగారం, చిట్యాల, మహదేవపూర్ సివిల్ ఆస్పత్రులు, ములుగు ఏరియా ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ములుగు ఏరియా ఆస్పత్రిలో ఒక్క మంగళవారమే 15 వందల మంది ఔట్ పేషెంట్(ఓపీ) విభాగానికి రావడం సీజనల్ వ్యాధుల ఉధృతిని వెల్లడిస్తోంది. దీంతోపాటు ఇన్‌వార్డులు జ్వరపీడితులతో నిండిపోతున్నాయి. జిల్లాలో 368 మలేరియా కేసులు నమోదు కాగా ఎక్కువ మంది బాధితులు ఏటూరునాగారం ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. గత ఏడాది ఆగస్టు వరకు జిల్లాలో 430 మలేరియా కేసులు నమోదు కాగా ఏడాది పూర్తయ్యే వరకు 630 నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే కొంతమేరకు జ్వర పీడితుల సంఖ్య తగ్గిందని చెప్పవచ్చు. ఈ ఏడాది జ్వరాలు ప్రబలకుండా అధికారులు ముందస్తు ప్రత్యేక చర్యలు తీసుకున్నప్పటికీ ఫలితం అంతంత మాత్రంగానే కనిపిస్తుంది.

ఏజెన్సీలోని ప్రధాన ఆస్పత్రులకు గత వారం రోజుల్లో వచ్చిన రోగుల వివరాలు..

ఆస్పత్రి	ఓపీ	ఐపీ	వైరల్ జ్వరాల కేసులు
ములుగు	6035	530	201
చిట్యాల	1203	171	73
ఏటూరునాగారం	2400	110	70
మహదేవపూర్	2170	460	50
మొత్తం	**11808**	**1271**	**294**

పారిశుధ్య లోపమే కారణం..

గంబూషియా చేపలు వదలడం, దోమ తెరల పంపిణీలాంటి కార్యక్రమాలను అధికారులు ముందస్తుగా చేపట్టినప్పటికీ పారిశుధ్య లోపం కారణంగానే రోగాలు ప్రబలుతున్నాయని తెలుస్తోంది. మునుపెన్నడూ లేని విధంగా దోమల లార్వాలను తినే గంబూషియా చేపలను బురద గుంటలు, మురుగు కాలువలు, చెరువుల్లో వదలాలని ఐటీడీఏ భావించింది. ఈ మేరకు నిర్దేశిత లక్ష్యం 10 లక్షల చేపలకుగాను 5 లక్షల చేపలను తెప్పించారు. ఇప్పటి వరకు 2.50 లక్షల చేపలను పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేసి గ్రామాల్లోని నీటి నిల్వ ప్రాంతాల్లో వదిలారు. అలాగే ఐటీడీఏ పరిధిలోని గ్రామాల ప్రజలకు 45,125 దోమ తెరలను పంపిణీ చేశారు. అయినప్పటికీ దోమలు వ్యాప్తి చెంది ఏజెన్సీవాసులు రోగాలబారిన పడుతూనే ఉన్నారు. ఏటూరునాగారం మండలంలోని గ్రామాల్లో మలేరియాతోపాటు పలువురు డెంగీ జ్వరంతో బాధపడుతున్నట్లు తెలిసింది.



ములుగు ఏరియా ఆస్పత్రిలో ఓపీ వద్ద బారులుదీరిన రోగులు

ఒకరిని అందుబాటులో ఉంచితే మేలు..

ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఇప్పటి వరకు 90 శాతం పూర్తయ్యిందని అధికారులు చెబుతున్నారు. గ్రామాలవారిగా మొదటి విడత కార్యక్రమం పూర్తయ్యింది. ప్రస్తుతం తప్పిపోయిన చిన్నారుల కోసం అంగన్‌వాడీ సెంటర్లలో అవుట్‌రీచ్ చేస్తున్నారు. అవుట్ రీచ్‌కి సైతం ఉన్న సిబ్బందిని మొత్తం కేటాయిస్తున్నారు. అలాకాకుండా ఒక్కో సబ్ సెంటర్‌లో ఇద్దరేసి ఏఎన్‌ఎంలు ఉన్నచోట ఒకరిని గ్రామంలో ఉంచి మరొకరిని అవుట్ రీచ్‌కు కేటాయిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు. సబ్ సెంటర్లలో ఏఎన్‌ఎంలు అందుబాటులో లేకపోవడంతో మండల కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు.



31 తర్వాత అందుబాటులో ఉంటారు

ఈ నెల 31 వరకు జిల్లాలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనుంది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి గ్రామాల్లోని సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీ కేంద్రాల్లో వైద్యులు, ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉంటారు. సెప్టెంబర్ 1వ తేదీ తర్వాత కూడా ఎవరైనా వ్యాక్సిన్ వేయించుకోని చిన్నారులు ఉంటే వారిని పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లకు రావాలని కోరతాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 25వ తేదీ వరకు కార్యక్రమాన్ని కొనసాగించనున్నాం.

– డాక్టర్ అల్లెం అప్పయ్య, డీఎంహెచ్‌ఓ

తల్లీబిడ్డకు భరోసా

▶మొదటిపేజీ తరువాయి

అందుబాటులోకి వస్తే మెరుగైన వైద్యం కోసం నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి.

జిల్లా ఏజెన్సీలోని ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, వాజేడు, వెంకటాపురం(కే), కన్నాయిగూడెం మండలాలకు వైద్యపరంగా ఏటూరునాగారం సామాజిక ఆస్పత్రి పెద్ద దిక్కుగా సేవలందిస్తోంది. గతంలో ఉన్న సౌకర్యాలతోపాటు అదనంగా మాతాశిశు సంరక్షణ ఆస్పత్రిని(ఎంసీసీహెచ్) ప్రభుత్వం మంజూరు చేసింది. 50 పడకల సామర్థ్యంతో దీనిని నిర్మించనున్నారు. ఆస్పత్రి నిర్మాణానికి రూ.7 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం) నిధులతో ఈ ఆస్పత్రిని నిర్మించనున్నారు. జూలై 24న వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి ఆస్పత్రిని సందర్శించిన సందర్భంగా ఇక్కడ నూతనంగా 50 పడకల మాతాశిశు సంరక్షణ ఆస్పత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎస్ఎంఎస్ఐడీసీ) ఇంజనీర్లు ఇటీవల ఆస్పత్రి వెనుక భాగంలోని ఖాళీ స్థలం కొలతలు తీసుకున్నారు. ఆస్పత్రి ద్వారా ఆరు మండలాల గర్భిణులు ప్రసూతి కావడానికి, చిన్నపిల్లల అనారోగ్య సమస్యల సత్వర పరిష్కారం కోసం ఎంసీసీహెచ్ ఉపయోగపడనుంది. గతంలో ప్రత్యేకంగా మాతాశిశు సంరక్షణ ఆస్పత్రి లేకపోవడంతో తల్లి,బిడ్డలు ప్రాణాలను కోల్పోయిన సందర్భాలున్నాయి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సేవలు...

సామాజిక ఆస్పత్రిలో పెద్ద ఆపరేషన్లు, నార్మల్ డెలివరీలు చేసేందుకు ప్రసూతి గదులు ఉన్నాయి. చిన్నపిల్లలకు వచ్చే రోగాలను నివారించేందుకు నవజాత శిశు సంరక్షణ కేంద్రం ఉంది. ఎక్స్‌రే, రక్త నిధి కేంద్రం, ల్యాబ్, జనరల్ వార్డు, ప్లేట్‌లెట్స్ కౌంట్ మిషన్, అల్ట్రా స్కానింగ్ సిస్టమ్స్ ఉన్నాయి.

మాతాశిశు ఆరోగ్యానికి భరోసా..



ఏటూరునాగారంలోని సామాజిక ఆస్పత్రి

ఇప్పుడు నిర్మించబోయే మాతా,శిశు సంరక్షణ ఆస్పత్రి వల్ల తల్లీబిడ్డకు ఒకే దగ్గర చికిత్స అందనుంది. స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు స్థానికంగా ఉంటూ చికిత్స, ఆపరేషన్లు చేస్తారు. ఉచితంగా మందులతోపాటు నూతనంగా ప్రవేశపెట్టిన అమ్మఒడి వాహనాలు, కేసీఆర్ కిట్లు, మగశిశువు జన్మిస్తే రూ.12 వేలు, ఆడశిశువు జన్మిస్తే రూ.13 వేలు వంటి పథకాలు మరింత మెరుగుపడి ప్రజలకు చేరువవుతాయి. మాతా శిశుసంరక్షణ ఆస్పత్రి ఏర్పాటు తర్వాత ఇక్కడ జరిగే డెలివరీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ అప్పర్ల, స్త్రీ వైద్య నిపుణురాలు మానసరెడ్డి పేర్కొన్నారు.

సామాజిక ఆస్పత్రిలో ఈ ఏడాది జరిగిన ప్రసవాల వివరాలు..

జనవరి	61
ఫిబ్రవరి	54
మార్చి	74
ఏప్రిల్	81
మే	107
జూన్	97
జూలై	103
ఆగస్టు 28 వరకు	99

‘స్లో’ మిషన్

హన్మకొండ: ప్రజలకు పరిశుద్ధ జలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిర్దేశిత గడువు ముగిసినప్పటికీ సగం వరకు కూడా పనులు పూర్తి కాలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో జనగామ నియోజకవర్గాన్ని మినహాయిస్తే మిగిలిన సెగ్మెంట్లలో ఓవర్‌హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, సంపుల పనులు ఇంకా నిర్మాణ దశలోనేఉన్నాయి. ఇదే తీరుగా పనులు కొనసాగితే మరో రెండేళ్లు గడిచినా ఇంటింటికి పరిశుద్ధ నీళ్లు వచ్చేది కష్టమేనని తెలుస్తోంది. గోదావరి, కృష్ణ జలాలను వినియోగంలోకి తీసుకురావడం ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని ఇంటింటికి అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఒక గ్రామంలోని ప్రతి వ్యక్తికి రోజుకు కనీసం 100 లీటర్లు, పట్టణాల్లో 135 లీటర్లు, నగరాల్లో 150 లీటర్లు అందించడమే ఈ పథకం లక్ష్యం. అయితే ఒక్కో నియోజకవర్గంలో మొత్తం 3,405 ఆవాసాలకు నీళ్లు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రూ. 4,500 కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిని ఐదు సెగ్మెంట్లుగా విభజించారు. హైదరాబాద్ మెట్రో, పాలేరు, దిగువ మానేరు (ఎల్‌ఎండీ)- పరకాల- వరంగల్, గోదావరి- రామప్ప , ఎల్.మడుగు -మంథని-భూపాలపల్లి సెగ్మెంట్లుగా విభజించారు.

జనగామకే నీళ్లు...

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 3,405 ఆవాసాలకు నీరు అందించేందుకు లక్ష్యంగా పెట్టుకోగా, 2017 ఆగస్టు నాటికి 2,797 ఆవాసాలకు నీళ్లు అందివ్వాల్సి ఉంది. అయితే మిషన్ భగీరథ పనుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా ఇప్పటి వరకు సగం పనులు పూర్తి కాలేదు. హైదరాబాద్ మెట్రో సెగ్మెంట్ పరిధిలో జనగామ నియోజకవర్గంతో పాటు స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి, లింగాలఘణపురం, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల ప్రజలకు నీళ్లు అందుతున్నాయి. మొత్తంగా మెట్రో సెగ్మెంట్ పరిధిలో ఉన్న 704 ఆవాసాలకు నీళ్లు అందుతున్నాయి. నిర్దేశించిన లక్ష్యం లోపు నీళ్లు అందివ్వాల్సిన 2,073 ఆవాసాలకు నీళ్లు అందడం లేదు. ఇందుకు సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందించకుంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని సీఎం కేసీఆర్ పలుమార్లు ప్రకటించారు. మరో ఏడాదిన్నర వ్యవధిలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలంటే మిషన్ భగీరథ పనులు త్వరితగతిన చేపట్టాల్సిన అవసరం ఉంది.

జిల్లా	ఆవాసాలు	జనాభా
భూపాలపల్లి	892	6,58,292
మహబూబాబాద్	1,398	7,09,107
జనగామ	41	39175
వరంగల్ రూరల్	777	6,36,688
వరంగల్ అర్బన్	205	2,88,762

అంతర్గత పైపులెప్పుడు...?

మిషన్ భగీరథ పథకంలో ఐదు సెగ్మెంట్లుగా విభజించి ఓహెచ్ ఎస్ఆర్, మంచినీటి చెరువులు, సంపులకు గోదావరి, కృష్ణ నదుల నుంచి నీటిని తీసుకొస్తున్నారు. ఇక్కడి నుంచి ఇంటింటికి నీరు అందించేందుకు అవసరమైన పైపులైన్ల నిర్మాణ పనులు గ్రామీణ నీటిపారుదల శాఖ చేపడు తోంది. వీటికి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో రూ.712.65 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 3,405 ఆవాసాల్లోని 23,32,024 మంది జనాభాకు తాగునీరు అందించనుంది. ఈ పనులు ఈ ఏడాది జూన్ లోపు పూర్తి కావాల్సి ఉండగా సగం కూడా కాలేదు. కేవలం మెట్రో సెగ్మెంట్ పరిధిలో పూర్తయ్యాయి. మిగిలిన నాలుగు సెగ్మెంట్ల పరిధిలో 60 శాతం పనులు పూర్తయ్యాయి.



వరంగల్ వ్యవసాయ మార్కెట్ వద్ద భగీరథ పైపులతో నిలిచిన వాహనాలు

గోపాల్‌పూర్ శివారులో గుప్తనిధుల తవ్వకాలు

- పూజలతోపాటు ఓ మూగజీవాన్ని బలిచ్చిన దుండగులు
- వారం రోజులుగా తతంగం
- భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

కలకలం



గుప్తనిధుల కోసం క్షుద్రపూజలు చేసిన ప్రదేశం



గుట్టపైన ఉన్న పురాతన లక్ష్మీనర్సింహస్వామి ఆలయం

ఎల్కతుర్తి (హుస్నాబాద్): కష్టపడకుండా డబ్బు వస్తుందనుకున్న దుండగులు పురాతన ఆలయాల్లో గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపడుతున్నారు. ఇందుకు మూగజీవాలను సైతం బలిస్తున్నారు. మిగిలిన అవశేషాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలాంటి సంఘటనే మండలంలోని గోపాల్‌పూర్ శివారులో ఆలస్యంగా వెలుగుచూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపాల్‌పూర్ గ్రామ శివారులో పురాతన లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆనవాళ్లు ఉండగా ఆ గుట్టను గుడిబండ అని పిలుచుకుంటామని, ఆలయంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి విగ్రహం కొన్నేళ్ల క్రితమే మాయమైనట్లు గ్రామస్తులు కథలుగా చెప్పుకుంటున్నారు. కాగా, ఆ ఆలయం ఉన్న గుట్ట కింది భాగంలో ఉన్న ఓ పెద్ద బండరాయి కిందుగా గుర్తు తెలియని దుండగులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. గుప్త నిధులను పొందేందుకు ఏదైన మూగజీవాన్ని బలివ్వాలనే కారణంతో కంచర్ల వీరస్వామి అనే రైతుకు చెందిన కోళ్యాగను బలిచ్చి, దాని రక్తాన్ని పూజలో వాడుకున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయి. కాగా, మరుసటి రోజు ఆ రైతు పొలం వద్దకు వచ్చి చూసే సరికి కోళ్యాగ చనిపోయి ఉంది. దీంతో ఆ విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పి ఏదైన విషపురుగు కరిచిందేమోనని భావించి అక్కడే ఖననం చేశారు. తర్వాత వారికి పక్కనే పూజలు చేసిన ప్రదేశం కనిపించడంతో గుప్తనిధుల కోసమే తమ మూగజీవాన్ని బలిచ్చి ఉంటారని బాధితులు భావిస్తున్నారు.

గుప్తనిధులు దొరికాయా, లేదా.?

సుమారు వారం రోజులుగా ఈ తతంగం జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. కోళ్యాగ చనిపోవడం, తవ్వకాలు, పూజలు కనిపించడంతో గుప్తనిధుల కోసమే ఈ తతంగమంతా జరిగినట్లు భావిస్తున్నారు. కాగా, తవ్విన ప్రదేశంలో గుప్తనిధులు దొరికాయా? లేక ఇంకా తవ్వకాలు జరిగే అవకాశాలు ఉన్నాయా? లేక తస్కరించుకుని వెళ్లారా? అనే పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

భయాందోళనలో రైతులు..

తమ పంట పొలాలకు ఎలాంటి భయం లేకుండా వెళ్లే రైతులకు దుండగులు క్షుద్రపూజలు నిర్వహించారనే సమాచారంతో ఆ చుట్టుపక్కల ఉండే రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయాన్ని బయటపెడితే తమకేమైన హాని తలపెడుతారేమోనని జంకుతున్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కడా కనిపించని గుప్తనిధుల వేట ఎల్కతుర్తి మండలంలో చోటు చేసుకోవడంతో మండలంలో కలకలం రేగింది. ఈ విషయం ఈనోట ఆనోట పోలీసులకు తెలిసింది. గుప్తనిధుల కోసం వచ్చి పూజలు చేసిన దుండగులను పట్టుకుంటారా.? రైతుల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆత్మకూరు(పరకాల): రోడ్డు ప్రమాదంలో ఓవ్యక్తి మృతిచెందిన సంఘటన మండలకేంద్ర సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా ములుగుకు చెందిన ఎండి.సిరాజ్(26) మూడేళ్లుగా ఆత్మకూరులో ఉంటూ గ్రామాలలో ఇడ్లీలు తిరిగిఅమ్ముతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం ములుగుకు బైక్‌పై వెళ్లి బియ్యం, కూరగాయలు తీసుకొని తిరిగి ములుగు నుంచి ఆత్మకూరుకు వస్తుండగా ఆత్మకూరు సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

పాముకాటుతో రైతు..

వర్ధన్నపేట: పాముకాటుతో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని ల్యాబర్తి గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బొల్లం చిన్న కొమురయ్య (62) వ్యవసాయ బావి వద్ద పనులు చేస్తుండగా పాముకాటు వేసింది. చికిత్స నిమిత్తం బాధితుడిని వరంగల్‌కు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గమధ్యలో మృతిచెందాడు.

కారు ఢీకొని..

చిల్పూరు(స్టేషన్ ఘన్‌పూర్): మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ శివారులో గత 10రోజుల క్రితం ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న సంఘటనలో వరంగల్‌కు చెందిన చింతనూరి పవన్‌కుమార్ (24) తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు చిల్పూరు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

చికిత్స పొందుతూ ఇద్దరు..

తొర్రూరు(పాలకుర్తి): రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై సుదర్శన్‌రావు కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన మాచర్ల వెంకటేశ్వర్లు (55) తన కుమారై స్వగ్రామమైన తొర్రూరుకు వచ్చాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి పాన్‌షాపుకు వెళ్లి అక్కడి నుంచి రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొనడంతో వెంకటేశ్వర్లు తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట(జనగామ): మండలంలోని ఆలింపూర్ గ్రామ సమీపంలో ఈ నెల 28న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన మహేందర్, నాగిరెడ్డిపల్లికి చెందిన పందుగ కనుకయ్య ద్విచక్రవాహనంపై బయలుదేరి నాగిరెడ్డిపల్లికి వెళ్తుండగా ఆలింపూర్ గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్నారు. దీంతో మహేందర్ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన విదితమే. కాగా, తీవ్ర గాయాల పాలైన కనుకయ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా అక్కడ మూడు రోజుల పాటు మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు మృతి చెందాడు. మృతుడు కనుకయ్యకు భార్య కవిత, ఒక కుమారై, కుమారుడు ఉన్నారు.

రైలు నుంచి జారిపడి 'సాక్షి' ఏసీఓ మృతి



మృతి చెందిన బీసు వెంకన్న (ఫైల్)

జనగామ అర్బన్: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి 'సాక్షి' అసిస్టెంట్ సర్క్యులేషన్ ఆఫీసర్ (ఏసీఓ) బీసు వెంకన్న (40) మంగళవారం మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన బీసు వెంకన్న జనగామ పట్టణంలోని కృష్ణనగర్ కాలనీలో(సూర్యాపేట రహదారి) నివాసముంటున్నాడు. ఈ క్రమంలో వెంకన్న కార్యాలయ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం జనగామ నుంచి కాజీపేటకు రైలులో వెళ్తున్నారు. ఈ క్రమంలో జనగామ–యశ్వంతపూర్ రైల్వేస్టేషన్ల ఆయన ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా, మృతుడికి భార్య కవిత, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. జనగామ రైల్వే పోలీసులు మృతదేహాన్ని జనగామ ఏరియా ఆస్పత్రి మార్చురికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, వెంకన్నపై ఆయన మిత్రులు, జర్నలిస్టులు, సహోద్యోగులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'సాక్షి' కార్యాలయ అధికారులు కూడా సంతాపం వ్యక్తం చేశారు.

చెట్ల కిందే పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు



శిథిలావస్థలో సర్కారు బడి

- చెట్ల కిందే చదువులు
- పట్టించుకోని పాలకులు
- వర్షం కురిస్తే అంతే..

పెచ్చులూడి బాలుడికి గాయాలు



పెచ్చులూడుతున్న పాఠశాల భవనం



పెచ్చులూడి తలకు గాయాలైన విద్యార్థి అనిల్

చెన్నారావుపేట(నర్సంపేట): పాఠశాల భవన పెచ్చులూడి బాలుడికి గాయాలైన సంఘటన వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని గురిజాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆలస్యంగా వెలుగుచూసింది. వివరాల్లోకెళితే.. ఈ పాఠశాలలో 280 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి శిథిలావస్థలో ఉన్న మూడు గదుల్లో పాఠాలు బోధిస్తున్నారు. మూడు గదులు సరిపోకపోవడంతో చెట్ల కిందే కాక వర్షం వచ్చినపుడు హైస్కూల్‌కు చెందిన డిస్మెటల్‌కు చెందిన భవనాలలో విద్యను బోధిస్తున్నారు.

స్లాబ్ పెచ్చులూడి విద్యార్థికి గాయాలు..

గురిజాల గ్రామానికి చెందిన డ్యాగల శ్రీను, సుజాతల కుమారుడు అనిల్ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో రోజూలాగానే పాఠశాలకు వెళ్లిన అనిల్‌పై స్లాబ్ పెచ్చులూడి తలపై పడ్డాయి. దీంతో అనిల్ తల పగిలింది. రక్తం కారుతుండడంతో గమనించిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు స్థానిక ఆర్‌ఎంపీ వద్ద చికిత్స చేయించారు. దీంతో భయాందోళనకు గురైన ఉపాధ్యాయులు చెట్లకిందనే విద్యను బోధిస్తున్నారు. వర్షం కురిస్తే విద్యార్థులకు పాఠాలు బోధించడం ఇబ్బందికరంగా ఉందని పాఠశాల హెచ్‌ఎం సరితాభాయి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని డీఈఓ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. పలుమార్లు ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఎస్‌ఎంసీ చైర్మన్ అశోక్, వేముల వేణు, గజ్జి రాజు, అల్లి రాజుతో పాటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అదనపు తరగతి గదులకు నిధులు విడుదల చేసి వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇసుక సైట్ హ్యాక్

- 27 ఇసుక పర్మిట్లు రద్దు
- స్పష్టత లేక నిలిచిన రవాణా
- ఆందోళన చేపట్టిన డ్రైవర్లు

మహదేవపూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మారిన తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ వెబ్‌సైట్ హ్యాక్ గురైంది. ఈ సైట్‌ను హ్యాక్ చేసిన కొందరు నకిలీ పర్మిట్లు పొందారు. దీంతో అనుమానాస్పదంగా ఉన్న పర్మిట్లను టీఎస్‌ఎండీసీ రద్దు చేసింది. దీంతో ఏ పర్మిట్లు రద్దయ్యాయో తెలియక మహదేవపూర్ మండల పరిధిలో ఉన్న ఇసుక రీచ్‌లలో రవాణా ఆగిపోయింది. మహాదేవపూర్ మండలంలో 23 ఇసుక క్వారీలకు టీఎస్‌ఎండీసీ టెండర్లు నిర్వహించింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 3 కోట్ల 50 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను గోదావరి నుంచి తీయాలని నిర్ణయించారు. దీన్ని అమ్మడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.3,000 కోట్ల ఆదాయం సమకూరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇసుక అమ్మకాల కోసం టీఎస్‌ఎండీసీ సంస్థ ఆన్‌లైన్ ద్వారా అమ్మకాలు సాగిస్తోంది. ఇసుక కావాల్సిన వ్యక్తులు ఆన్‌లైన్ ద్వారా డబ్బులు చెల్లించి పర్మిట్లు పొంది, తమకు కేటాయించిన రీచ్ నుంచి ఇసుక తెచ్చుకోవాల్సి ఉంటుంది.

డ్రైవర్ల ఆందోళన

మహదేవపూర్ 4 ఇసుక రీచ్‌లో ఇసుక తీసుకునేందుకు హైదరాబాద్‌కు చెందిన 24 లారీలు చేరుకున్నాయి. ఆన్‌లైన్ ద్వారా ఆగస్టు 27న పొందిన పర్మిట్లను వారు రీచ్‌లో ఉన్న టీఎస్‌ఎండీసీ సిబ్బందికి ఇచ్చారు. వీటిలో ఇసుక నింపేందుకు క్షేత్రస్థాయిలో సిబ్బంది నిరాకరించారు. 27వ తేదీన జారీ అయిన పర్మిట్లకు ఇసుక ఇవ్వొద్దని తమకు మౌఖికంగా ఆదేశాలు ఉన్నట్లు చెప్పారు. దీంతో తాము దూరం నుంచి వచ్చామంటూ ఇసుక నింపాల్సిందేనని డ్రైవర్లు డిమాండ్ చేశారు. మూడు రోజులైనా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో విసిగి వేసారిన లారీడ్రైవర్లు మంగళవారం క్వారీ వద్ద ధర్నాకు దిగారు. ఈ అంశంపై టీఎస్‌ఎండీసీ జనరల్ మేనేజర్ రాజిరెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా... లారీ డ్రైవర్లు, యజమానులు టీఎస్‌ఎండీసీ కార్యాలయానికి వచ్చి పర్మిట్లు ఎవరి వద్ద తీశారో వాంగ్మూలం ఇస్తే ఇసుక నింపుకునేందుకు అనుమతి ఇస్తామన్నారు. లారీ డ్రైవర్లు, యజమానుల వాంగ్మూలం ఆధారంగా అక్రమ పర్మిట్లు పొందిన వ్యక్తుల వివరాలు ఆరా తీసి సైబర్ చట్టాల ప్రకారం వారిపై ఫిర్యాదు చేయబోతున్నామని వెల్లడించారు.

27 డీడీలు చెల్లవు

టీఎస్‌ఎండీసీ సైట్ హ్యాక్ అయ్యింది. దీంతో ఓఆర్‌డీ 2441333 నుంచి ఓఆర్‌డీ 2441356 నంబరు వరకుగల పర్మిట్లకు ఇసుక నింపొద్దంటూ టీఎస్‌ఎండీసీ ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయి. అందువల్లే అనుమానం ఉన్న నంబర్లతో జారీ అయిన పర్మిట్లను అనుమతించడం లేదు. **–కేఎల్‌ఎన్‌రావు, టీఎస్‌ఎండీసీ ప్రాజెక్టు ఆఫీసర్**

చీరల పంపిణీని సమర్థవంతంగా నిర్వహించాలి

- 18 ఏళ్లు నిండిన మహిళలందరికీ చీరలు
- జిల్లాలో 2,39,846 మంది లబ్ధిదారులు
- కలెక్టర్ ఆకునూరి మురళి



తహసీల్దార్లకు సూచనలిస్తున్న కలెక్టర్ మురళి

భూపాలపల్లి:

బతుకమ్మ పండుగ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆకునూరి మురళి అధికారులను ఆదేశించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీపై కలెక్టరేట్‌లో ఆయన తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగను ప్రతిఒక్క మహిళా సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమాన్ని అవకతవకలకు తావివ్వకుండా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు జిల్లా స్థాయిలో పర్యవేక్షణకు జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌లాల్, మండల స్థాయిలో తహసీల్దార్లు నోడల్ అధికారులుగా ఉండాలన్నారు. ప్రభుత్వం నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు చీరలు, జాకెట్లు వస్తాయని వాటిని గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ హాస్టళ్లలో ఎక్కడ వీలైతే అక్కడ భద్రపరచాలన్నారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఆహార భద్రత కార్డు, ఆధార్ కార్డు కలిగి ఉండి 18 ఏళ్లు నిండిన ప్రతీ మహిళకు చీరలందేలా చూడాలన్నారు. ఇందుకు గ్రామ స్థాయిలో వీఆర్‌ఓ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, విలేజ్ ఆర్గనైజింగ్, చౌకధరల దుకాణం డీలర్‌తో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. చౌక ధరల దుకాణాలకు నోడల్ అధికారులుగా వీఆర్వో లేదా వీఆర్‌ఏలను నియమించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. జిల్లాలో ఆరు ప్రాంతాల్లో చీరల గోదాములను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ గోదాముల నుంచి సంబంధిత మండలాలకు చీరలను పంపిణీ చేస్తామన్నారు. గోవిందరావుపేట, చిట్యాల, సమ్మక్క-సారలమ్మ తాడ్వాయి, కాటారం, వాజేడు, గణపురం గోదాం మండల కేంద్రాల్లోని గోదాముల్లో చీరలు భద్రపరుస్తామని, వాటికి ఇన్‌చార్జులుగా స్థానిక తహసీల్దార్లు వ్యవహరిస్తారని వెల్లడించారు. అక్కడి నుంచి సమీప మండలాలకు చీరలు సరఫరా చేస్తామన్నారు. సమావేశంలో జేసీ అమయ్‌కుమార్, డీఆర్వో మోహన్‌లాల్, ఆర్డీఓ వీరబ్రహ్మచారి, డీపీఓ, ఇంచార్జీ డీఆర్‌డీఓ చంద్రమౌళి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయిస్తే రేషన్ కట్

జిల్లాలో గుడుంబా తయారీతోపాటు విక్రయిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆకునూరి మురళి తహసీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. గుడుంబా తయారు చేసిన, విక్రయించిన వారి రేషన్‌కార్డులను రద్దు చేయాలన్నారు. సంపూర్ణ గుడుంబారహిత జిల్లాగా జయశంకర్ భూపాలపల్లిని మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమావేశంలో జేసీ అమయ్‌కుమార్, డీఆర్వో మోహన్‌లాల్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ పి.కొండయ్య
- ఘనంగా స్పోర్ట్స్ డే, ధ్యాన్‌చంద్ జయంతి



ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధికారులు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): విద్యార్థి దశలో పిల్లలు క్రీడలపై ఆసక్తిని పెంచుకొని జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ పి.కొండయ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో మంగళవారం హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని స్పోర్ట్స్ డేను జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించా రు. కార్యక్రమానికి సింగరేణి జీఎం కొండయ్య ముఖ్యఅతిథిగా హాజరై క్రీడల పతాకంను ఎగురవేసి ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల సమర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని జాతీయ హాకీ క్రీడాకారుడు బి.అబ్లేదర్‌ను ఘనంగా సన్మానం చేసి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా జీఎం కొండయ్య మాట్లాడుతూ క్రీడల్లో పలువురు రాణిస్తున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖ రాలకు ఎదగాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి చంద్రమౌళి, సింగరేణి అధికారులు పద్మనాభరెడ్డి, రాజేంద్రకుమార్, శివరావు, పీఈటీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షు డు సమ్మయ్య, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీని వాస్, పైడిపల్లి రమేష్, జల్ది రమేష్, పెంట రవీందర్, చల్లగురుగుల సాంబయ్య, రాజేందర్, అభినవ్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.



బురదమయమైన రోడ్డు..



భూపాలపల్లి అర్బన్: చిట్యాల మండలంలోని నవాబుపేట, ఏల్లెటిరామయ్యపల్లి గ్రామాల మధ్య ప్రధానరాహదారి పూర్తిగా గుంతలమయం అయింది. రోడ్డు పూర్తిగా కుంటను తలపిస్తుంది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు.

– పంపినవారు. కె.రాజు ఏల్లెటిరామయ్యపల్లి

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

విచ్చలవిడిగా 'ప్లాస్టిక్' అమ్మకాలు

పట్టించుకోని నగర పంచాయతీ అధికారులు

భూపాలపల్లి అర్బన్: పట్టణంలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల అమ్మకం యథేచ్ఛగా సాగుతున్న అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కూరగాయల మార్కెట్, ఇతర దుకాణాల్లో 40 మైక్రాన్ల కంటే తక్కువ కలిగిన ప్లాస్టిక్ కవర్‌లు విచ్చల విడిగా వాడుతున్నారు. కిరాణం దుకాణాల్లో ఈ కవర్లు బహిరంగంగానే అమ్ముతున్నారు. అయినా మున్సిపల్ అధికారులకు చీమకుట్టినట్‌లైనా లేకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిబంధనలు నీళ్లు..

కేంద్ర పర్యావరణ శాఖ 2011లో ప్లాస్టిక్ నియంత్రణ నిబంధనలను విడుదల చేసింది. దీని ప్రకారం 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ బ్యాగులను నిషేధించింది. అంతే కాకుండా నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని ప్రతీ మున్సిపల్ సమావేశంలో కౌన్సిల్ తీర్మానం చేసింది. ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం వల్ల వచ్చే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం మున్సిపాలిటీల్లో ప్రచారం చేశారు. ప్లాస్టిక్ బ్యాగులకు బదులు జనుపనారతో చేసిన, పేపర్ బ్యాగులను సహాయక సంఘాల ద్వారా తయారు చేయాలి కాని మార్కెట్‌లలో అలాంటి బ్యాగులు లభించకపోవడంతో ప్రజలు ప్లాస్టిక్ వైపు మొగ్గ చూపుతున్నారు.



ప్లాస్టిక్ బ్యాగుల వలన కలిగే అనర్థాలు

- ప్లాస్టిక్ బ్యాగులు వాడి పడేయడం వలన పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుంది.
- వాటిలో వేడి పదార్థాలు తీసుకురావడం వలన హానికరమైన రసాయనాలు ఆహార పదార్థాల్లో కలిసి ఆరోగ్యాన్ని చెడగొడుతున్నాయి. దీంతో పిల్లల్లో బుద్ధి మాంద్యం, నాడి మండల వ్యవస్థ కేన్సర్‌లాంటి వ్యాధులు తలెత్తుతున్నాయి.
- విచ్చలవిడిగా పడేయడం వలన భూమి కాలుష్యం, జల కాలుష్యం, వాటిని కాల్చడం వలన హాని కరమైన రసాయనాలు గాలిలో కలిసి వాయు కాలుష్యానికి కారణమౌతున్నాయి.
- ఆహార పదార్థాలను క్యారీ బ్యాగులలో కట్టిపడేయం మూలంగా వాటిని తిని మూగ జీవాలు చనిపోతున్నాయి.
- ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు డ్రెయినేజీల్లో వేయడం వలన మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుంది.

న్యూస్ బాక్స్

బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా నవీన్



చిట్యాల: బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా మండలంలోని గిద్దెముత్తారం గ్రామానికి చెందిన బొమ్మ నవీన్‌ను ఏక గ్రీవంగా నియమించినట్లు విద్యార్థి విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి మండ ప్రశాంత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామస్తుల ఆర్థిక సాయం

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన నిది గొండ రాజేష్(26) ఇటీవల అ నారోగ్యంతో మృతి చెందగా అ తడి మిత్రులు, గ్రామస్తులు కలి సి రూ. 13,500 ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాజేష్ మృతి ఆయన కుటుంబానికి తీర ని లోటన్నారు. కార్యక్రమంలో ఆడేపు సంపత్, పుష్పలత, రాజు, శేఖర్, దేవేందర్, సుధాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సాదాబైనామా నిర్వహణ

చిట్యాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాదాబైనామా కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారని టీడీపీ యూత్ మండల అధ్యక్షుడు నక్క భాస్కర్, జిల్లా నాయకుడు కామిడి రత్నాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. చిలుకుల రాయకోంరు, దొడ్డి కిష్టయ్య, గుర్రపు తిరుపతి, బుర్ర శ్రీనివాస్, గుమ్మడి సత్యనారాయణ, మాసు సారయ్య, భైరం రామక్రిష్ణ, శివ ఉన్నారు.

వివాహిత ఆత్మహత్య

గణపురం: మండలంలోని నగరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన చిత్తారి అమృత(40) అనే వివాహిత మంగళవారం తెల్లవారుజామున బావిలో పడి మృతి చెందింది. గణపురం ఎస్సై ప్రవీణ్‌కుమార్ కథనం ప్రకారం.. అమృత గత కొద్దిరోజులగా అనారోగ్యంతో బాధపడుతుందని, దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. మృతురాలి భర్త స్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి

కలెక్టర్ ఆకునూరి మురళి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మురళి



సమావేశానికి హాజరైన తహసీల్దార్లు

భూపాలపల్లి: పేదరిక నిర్మూలనకు తహసీల్దార్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన రెవెన్యూ అధికారులు సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో పేదరికాన్ని పారద్రోలుటకు విద్య, వైద్యం, ఆహారం భద్రత, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, పారిశుద్ధ్యం, విద్యుత్, రవాణా సౌకర్యాల కల్పన, తాగునీరు తదితర పది అంశాల్లో ప్రధానంగా దీపం పథకం ద్వారా ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ సహకారంతో ఈ కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించేందుకు ముందుకు వచ్చిన అధికారులకు గ్రామాలను దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 72 గ్రామాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వో సహా ఇతర అధికారులు దత్తత తీసుకున్నారని తెలిపారు. గ్రామాలను దత్తత తీసుకోవడానికి ముందుకు రావాలని కలెక్టర్ మురళి తహసీల్దార్లకు సూచించారు. అనంతరం జిల్లాలో చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం, భూమి కేటాయింపులు, లబ్ధిదారుల ఎంపిక వేగంగా జరగాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జేసీ అమయ్‌కుమార్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఇప్పలపల్లిని జీపీగా ఏర్పాటు చేయాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మొగుళ్లపల్లి: మండలంలోని అకినపల్లి శివారులో ఉన్న ఇప్పలపల్లి గ్రామాన్ని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సోమవారం సాయంత్రం భూపాలపల్లి ఆర్డీఓ వీరబ్రహ్మచారికి వినతిపత్రం అందించారు. సీఎం కేసీఆర్ హామీ మేరకు పంచాయతీగా ఏర్పాటు చేయాలని గుర్తు చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారి లో విజయతిరుపతి, పోశయ్య, హరీష్, శిరీష తదితరులు ఉన్నారు.

బీజేవైఎం కోశాధికారిగా నవీన్‌గౌడ్

రేగొండ: మండలంలోని దుంపిళ్లపల్లికి చెందిన బోనగాని నవీణ్‌గౌడ్‌ను బీజేవైఎం మండల కోశాధికారిగా నియమించినట్లు మండల అధ్యక్షుడు సుంకరి మనోహర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నవీన్‌గౌడ్ మాట్లాడుతూ చందుపట్ల కీర్తిరెడ్డికి, వెన్నంపెల్లి పాపయ్యకు నవీన్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

లోకల్ వాయిస్

సులభ్ కాంప్లెక్స్‌లు నిర్మించాలి



భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రమైన భూపాలపల్లిలోని ప్రధాన రహదారిపై సులభ్ కాంప్లెక్స్‌లు లేకపోవడం విడ్డూరం. జిల్లా కార్యాలయాల్లో వివిధ పనుల నిమిత్తం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి వెళుతున్నారు. ప్రధాన రాహదారి, బస్టాండ్ దగ్గర కూడా మరుగుదొడ్లు లెకపోవడంతో మహిళలు, విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. పురుషులు రోడ్ల మిదనే మల విసర్జన చేస్తున్నారు. నగర పంచాయతీ అధికారులు నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. **–బట్టు కర్ణాకర్, భూపాలపల్లి**

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.
సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:
ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి
సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ ఉన్నాయి
బుధవారం ప్రత్యేక సేవ : సహస్ర కలశాభిషేకం

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్ఠం (రూ.)	కనిష్ఠం (రూ)
వ్యాపారస్తులు	---	---
పల్లికాయ	4400	3350
విజయమసూరి(పాతవి)	---	---
ఆర్ఎన్ఆర్	---	---
ఎంటీయూ1010	---	---
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	---	---
పల్లికాయ	4500	2000
జనుములు	---	---
కందులు కొత్తవి	4327	4157
పెసర్లు	4279	2659
ఆముదాలు	---	---
నువ్వులు(తెల్లవి)	---	---
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5170	4800
పసుపు(క్వింటాల్)		
కాడి	7025	6025
గోల	6625	5625
మిర్చి(క్వింటాల్)		
తేజ	5000	2000
వండర్‌హాట్	2000	1000
తాలు	1000	500

పాడి-పంట

పాడి ఎంపికపైనే పాలసిరులు

చెన్నారావుపేట(నర్సంపేట): పాడి పశువుల ఎంపిక విధానంపైనే పాల ఉత్పత్తి ఆధారపడి ఉంటుంది. దీంతో పాటు ఎండుగడ్డి, పచ్చిగడ్డి, దాణ తగినంత అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నప్పుడే పాడి ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని చెన్నారావుపేట పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

పశువుల ఎంపిక విధానం:
అధిక పాల దిగుబడినిచ్చే సంకరజాతి జర్సీ, హెచ్ఎఫ్, గ్రెడెడ్ ముర్రా జాతుల గురించి తెలుసుకోవాలి. ఒకటి లేదా రెండు ఈతలు కలిగిన పశువులను ఎంపిక చేసుకోవాలి. ఉదయం సాయంత్రం, మరుసటి రోజు ఉదయం ఇలా మూడు పూటలు పాలు పితికే సామర్థ్యాన్ని అంచనా వేసుకుంటే మేలు. చర్మం మృదువుగా, మెడ పొట్టిగా, పై నుంచి చూస్తే త్రికోణాకారం ఉన్న పశువులతో మేలు జరుగుతోంది. డొక్కలు నిండుగా, వెనుక కాళ్ల మధ్య పొదుగు బాగా విస్తరించి, నాలుగు చనులు సమాన దూరంలో అమరి ఉన్నట్లు ఉండాలి. పొదుగుకు ఇరువైపులా పాలసిరలు(నరాలు) పెద్దవిగా ఉబ్బి, వంకర్లు తిరిగి ఉండాలి.

పశుగ్రాసంపై శ్రద్ధ:



పాడి ఆవు



పశువైద్యాధికారి శ్రీనివాస్

పశుపోషనలో ఎక్కువగా మేతకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పశువులు కొనేముందు రెండు నెలలకు సరిపడా గడ్డి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. తొందరగా కోతకు వచ్చే స్వీడ్ సుడాన్‌గడ్డి, అధిక దిగుబడినిచ్చే బహువార్షికాలైన ఏపీబీఎన్ లేదా కో–3 లాంటి రకాల గడ్డిని పెంచితే 5–6 పశువులను పోషించవచ్చు. చౌడు, నీరు నిలిచే భూముల్లో పారాగడ్డి, పొలం గట్లపైన సుబాబుల్, కాలువ గట్లపై అవిశ చెట్లు, పండ్ల తోటల మధ్య స్టైలో హమాటా లాంటి గడ్డి రకాలను పెంచుకోవచ్చు. ఎటువంటి భూమి లేని రైతులు అజోల్లా హైడ్రోఫోనిక్స్ విధానంలో పచ్చిగడ్డిని పెంచుకోవచ్చు. చాఫ్ కట్టర్(గడ్డిని కత్తిరించే యంత్రం) ఉంటే మేత వృథా కాదు. అధిక పాల దిగుబడికి పచ్చిమేత, ఎండుగడ్డి ఇవ్వాల్సి ఉంటుంది. సమీకృత దాణ, ఖనిజ లవణ మిశ్రమం పశువులకు అందించాలి. అలాగే దాణను జొన్న, సజ్జ, మొక్కజొన్న, చింత గింజల పొడి, వరి తౌడు, వేరు శనగ(చెక్క) పిండి ద్వారా తయారు చేసుకోవచ్చు. రైతులకు షాప్ కట్టర్స్(గడ్డిని ముక్కలుగా కట్ చేసే యంత్రం) యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. 2 హెచ్‌పీ 2బ్లేడ్స్ కలిగిన యంత్రానికి రూ. 9,405, 2 హెచ్‌పీ 3 బ్లేడ్స్ కలిగిన యంత్రానికి రూ. 10,125, 3హెచ్‌పీ 3 బ్లేడ్స్ కలిగిన యంత్రానికి రూ.11,880, 5 హెచ్‌పీ 5బ్లేడ్స్ కలిగిన యంత్రానికి రూ. 27 వేలు రైతు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టాలి

- హన్మకొండ ఉద్యానవనశాఖ అధికారి యమున



జామ మొక్కను పరిశీలిస్తున్న యమున, తదితరులు

భీమదేవరపల్లి(హుస్నాబాద్): రైతులు పండ్లతోటల పెంపకాన్ని చేపట్టాలని హన్మకొండ ఉద్యనావనశాఖ అధికారి యమున తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని పండ్ల మొక్కలను తహసీల్దార్ కిరణ్‌కుమార్‌తో కలిసి మంగళవారం ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండ్లతోటల పెంపకాన్ని చేపట్టేందుకు రైతులకు వివిధ రకాలైన రాయితీలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా మామిడి తోటల పెంపకానికి హెక్టార్‌కు రూ.9,600, జామకు రూ.16వేలు, దానిమ్మకు రూ.18వేల చొప్పున సబ్సిడీ అందిస్తామన్నారు. ప్రతీ రైతు 4హెక్టార్ల వరకు ఈ తోటలను పెంచుకోవచ్చన్నారు. తక్కువ నీటితో ఎక్కువ పంటల సాగు, దిగుబడి పొందేందుకు రైతులు బిందు, తుంపర్ల సేద్యం వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఈ పథకాలను మెట్ట ప్రాంత రైతులు అందిపుచ్చుకోవాలని ఆమె సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీపై, సన్న, చిన్నకారు, బీసీ రైతులకు 90 శాతంపై సబ్సిడీపై, ఓసీ రైతులకు 80శాతం సబ్సిడీపై బిందు,తుంపర్ల సేద్య పరికరాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆసక్తిగల రైతులు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలనిఆమె కోరారు. సమావేశంలో ఏఈఓ నాగరాజు ఉన్నారు.

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం
వరంగల్ వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
32.2°/24.6°
30.7/24.5

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్
ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

జాతరలో ట్రాఫిక్ నియంత్రణకు
పక్కా ప్రణాళిక

- రోడ్ల అభివృద్ధికి కార్యాచరణ
- ముందస్తుగా జాతర ఏర్పాట్లపై పోలీసుల దృష్టి
- మేడారంలో పర్యటించిన డీఎస్పీలు దక్షిణమూర్తి, కేఆర్‌కే ప్రసాద్



మేడారంలో జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఎస్పీలు దక్షిణమూర్తి, కేఆర్‌కే ప్రసాద్

ఎస్‌ఎస్ తాడ్వాయి:

రోడ్లు బాగుంటేనే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ ఉంటుందని పోలీసు అధికారులు భావిస్తున్నారు. 2016 జాతర సందర్భంగా జాతరలో ఎదురైన ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 2018 ఫిబ్రవరిలో జరిగే జాతరలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధిపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఈ మేరకు ములుగు డీఎస్పీ దక్షిణమూర్తి, మహదేవపూర్ డీఎస్పీ కేఆర్‌కే ప్రసాద్, పస్రా సీఐ బాలాజీతోపాటు జిల్లాలోని పలువురు సీఐలు మేడారంలో మంగళవారం పర్యటించారు. మేడారంలో జాతర పరిసర ప్రాంతాలను సందర్శించి భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు డీఎస్పీ దక్షిణమూర్తి జాతరలో చేపట్టనున్న ఏర్పాట్లను వివరించారు.

ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

ఎస్పీ భాస్కరన్ ఆదేశాల మేరకు జాతర ఏర్పాట్లపై పరిశీలించామన్నారు. జాతరలో భక్తుల వాహనాల ట్రాఫిక్ నియంత్రణ చర్యల కోసం భూపాలపల్లి నుంచి మేడారం వరకు ఉన్న రోడ్డు, కాటారం మీదుగా కాల్వపల్లి నుంచి మేడారం రోడ్డు, పస్రా నుంచి మేడారం వరకు ఉన్న రోడ్లను పరిశీలించామన్నారు. దెబ్బతిన్న రోడ్లను గుర్తించి అభివృద్ధి, మరమ్మతులపై సంబంధిత శాఖ అధికారులకు నివేదిక అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కొత్త రోడ్లను గుర్తించి ఫార్మేషన్ కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. జాతరలో భక్తులకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టేందుకు ఎస్పీ సూచనప్రాయంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. జాతరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కంటే ఈ సారి అదనంగా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. దేవతలకు మొక్కులు చెల్లించేందుకు క్యూలైన్లలో భక్తులు తొక్కిసలాటకు గురికాకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.

కేటీపీపీ ఎదుట ఇంజినీర్ల దీక్షలు

గణపురం(భూపాలపల్లి): విద్యుత్ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన పదోన్నతులను రద్దు చేయొద్దని తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్, అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీఈఏ) ఆధ్వర్యంలో కేటీపీపీ ప్రధాన గేటు వద్ద మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. టీఎస్‌పీఈఏ బ్రాంచ్ సెక్రెటరీ మల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల విభజన స్థానికత ఆధారంగా భర్తీ చేయాలని, స్థానికేతరులను వారి స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేశారు. సంతోష్, నరేష్, రామకృష్ణ, చంద్రశేఖర్, సుజిత్, తిరుపతి పాల్గొన్నారు.

కాళేశ్వరాలయం అభివృద్ధిపై సమావేశం

కాళేశ్వరం(మంథని): కాళేశ్వరాలయం అభివృద్ధిపై అసెంబ్లీహాళ్లో అష్యూరెన్స్ సమావేశం నిర్వహించారు. అష్యూరెన్స్ కమిటీ చైర్మన్ యాదవరెడ్డి అధ్యక్షతన మంగళవారం రాష్ట్రంలోని పలు దేవాలయాలపై 14అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆలయాల అభివృద్ధి, ఆదాయ, వ్యయాలపై చర్చించారు. కాళేశ్వరాలయానికి కేటాయించిన రూ. 25 కోట్లతో చేపట్టాల్సిన పనులపై కాళేశ్వర ఆలయ ఈఓ శ్రీనివాస్ వివరించారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న వెన్నంపెల్లి పాపయ్య

రేగొండ: తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలన్నీ కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపెల్లి పాపయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం 6 వందల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మాత్రం గ్రామాలకు ఆ నిధులు కేటాయించడంలో విఫలమైందని ఆరోపించారు. మండలంలోని రామగుండాలపల్లిలో గుంతల రోడ్డు కారణంగానే 108 వాహనం రావడం ఆలస్యమై భాస్కర్‌రెడ్డి మృతి చెందడాని ఆవేదన వ్యక్తం చేశారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా అంతర్గత రోడ్లు నిర్మించలేదన్నారు. స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి గ్రామాలను పట్టించుకోవడం లేదన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు సుంకరి మనోహర్, బండి శ్రీను, దేవేందర్, ప్రవీణ్, ఉప్పుమల్ల శంకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పెండెల రాజు, మల్లేష్, జాఫర్, పసుల మొగిళి ఉన్నారు.

ఏబీవీపీ కార్యకర్తకు జాతీయస్థాయి గుర్తింపు

- ఎన్‌ఎంసీఎంఈ కమిటీ సభ్యుడిగా నియామకం



రాంనేని శ్రీకాంత్‌ను అభినందిస్తున్న బీజేపీ నాయకులు

మహదేవపూర్: మారుమూల అటవీ గ్రామానికి చెందిన ఏబీవీపీ కార్యకర్తకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం రుద్రారం గ్రామానికి చెందిన రాంనేని శ్రీకాంత్ జాతీయ మైనార్టీ విద్యా సంస్థల మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో దేశవ్యాప్తంగా కేవలం 35 మంది సభ్యుల మాత్రమే ఉంటారు. లోకసభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌తో పాటు వివిధ రాష్ట్రాల విద్యాశాఖ మంత్రులు, కార్యదర్శులు, వివిధ యూనివర్సిటీల వైస్‌చాన్స్‌లర్లు కమిటీలో సభ్యులుగా ఉంటారు. శ్రీకాంత్‌ను బీజేపీ మండల అధ్యక్షుడు అన్కారి ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీధర్, నాయకులు కవ్వాల చంద్రశేఖర్, శంకర్, మధూకర్, రామకృష్ణ, వంశీ తదితరులు అభినందించారు.

'స్త్రీనిధి'తో ఆర్థికాభివృద్ధి

- ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు

ఏటూరునాగారం: స్త్రీ నిధి రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సీసీలు, వీఓఏ, ఏపీఎంలతో నిర్వహించిన స్త్రీనిధి రుణాల అవగాహన సదస్సుకు పీఓ హాజరై మాట్లాడారు. స్త్రీ నిధి ద్వారా మహిళలకు ప్రత్యేక రుణాలు ఇచ్చి వారిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గతంలో మైక్రో ఫైనాన్స్ బారిన పడి అనేక మంది మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. స్త్రీ నిధి రుణాలు పొందేందుకు గ్రామైక్య సంఘాలను గ్రూపులుగా విభజించారన్నారు. వీటి ఆధారంగా రుణాలు అందజేస్తామన్నారు. ఐకేపీ సిబ్బంది విధులను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించబోమన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేలా వీఓ సంఘాలు పనిచేయాలని, వీఓ సంఘాల పనితీరు మెరుగు పడేలా సీసీలు పర్యవేక్షించాలన్నారు. స్త్రీనిధి ఎంజీఎం అరుణ్‌సింగ్, మేనేజర్ కిరణ్, ఏపీడీ నూరొద్దీన్, ఏపీఎం సుజాత, సుదర్శన్‌రెడ్డి, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

15లోగా లక్ష్యం పూర్తి చేయాలి

- ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు



ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న పీఓ

ములుగు: మండలాల వారీగా కేటాయించిన హరితహారం లక్ష్యాలను అధికారులు సెప్టెంబర్ 15లోగా పూర్తిచేయాలని ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి పీఓ మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పీఓ మాట్లాడుతూ ప్రతి మండలానికి 4 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించామని గడువులోగా అధికారులు మొక్కలు నాటించాలన్నారు. ఇప్పటివరకు 2 లక్షల 60 వేల మొక్కలు మాత్రమే నాటారని, మిగతా 2 లక్షల 40వేల మొక్కలను అధికారులు సమన్వయంతో పూర్తిచేయించాలని ఆదేశించారు. నాటిన మొక్కలన్నింటినీ సంరక్షించాలన్నారు. అటవీశాఖ భర్తీ చేయనున్న పోస్టుల కోసం గిరిజన అభ్యర్థులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పీఓ తెలిపారు. గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీపీ భూక్య మంజూల, ఎంపీడీఓ విజయస్వరూప్, సీడీపీఓ విజయలక్ష్మీ, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

121 రకాల నైవేద్యాలతో గణపతికి పూజలు



నైవేద్యాలను సమర్పిస్తున్న భక్తులు

రేగొండ: మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి మంగళవారం 121 రకాల నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాదూరి ముక్తీశ్వర్, గౌరవ అధ్యక్షుడు ఎర్రం సదాశివశంకర్, కోశాధికారి నాగబండి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి హుండీ లెక్కింపు



ఆదాయం లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

రేగొండ: మండలంలోని శ్రీ కోడవటంచ లక్ష్మీ నర్సింహస్వామి హుండీ ఆదాయాన్ని మంగళవారం చైర్మన్ కొల్గూరి రాజేశ్వర్ రావు, ఈఓ సులోచన ఆధ్వర్యంలో లెక్కించారు. రూ.10, 42 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈఓ తెలిపారు. వాటిలో రెండు విదేశీ డాలర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. రాజేశ్వర్‌రావు, సులోచన మాట్లాడుతూ భక్తుల రద్దీ పెరగడంతో హుండీ ఆదాయం పెరిగిందన్నారు. సర్పంచ్ పోగు వీరలక్ష్మి రామప్ప ఈఓ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు మైస సుమలత, భిక్షపతి, పబ్బ శ్రీనివాస్, నర్సింగారావు, మిడిమిళ్ల రాజయ్య, మోరె రవీందర్, నర్సింహారెడ్డి, పాణి, సిబ్బంది మహిపాల్ రవీందర్, శ్రావణ్‌కుమార్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, బుచ్చమాచార్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షకు విద్యార్థుల ఎంపిక

భూపాలపల్లి అర్బన్: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 3న నిర్వహించే రాష్ట్రస్థాయి నేషనల్ అన్వేషిక ప్రయోగిక ప్రతిభ పరీక్షకు జిల్లా నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న జిల్లా స్థాయిలో ఈ పరీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. చల్వాయి మోడల్ స్కూల్‌కు చెందిన లోహిత్, భూపాలపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలకు చెందిన శ్రీహర్షిత, గోరికొత్తపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన అజయ్, ములుగులోని సెయింట్ ఆంథోనీ పాఠశాలకు చెందిన అనిల్‌కుమార్ పరీక్షకు ఎంపికయ్యారు.

సీపీఎస్ హఠావో..

గళమెత్తిన ఉద్యోగ లోకం

- నేటి బైక్ ర్యాలీకి సమాయత్తం
- ప్రభుత్వ కార్యాలయాల్లో పోస్టర్ల ఆవిష్కరణ
- విజయవంతం చేయాలని నాయకుల పిలుపు

హన్మకొండ అర్బన్ :

సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉద్యోగులు సిద్ధమవుతున్నారు. బుధవారం నిర్వహించే బైక్ ర్యాలీ, సెప్టెంబర్ 1న భోజన విరామ నిరసనలు విజయవంతం చేసి తమ గళం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినిపించే విధంగా పక్కాగా కార్యాచరణ రూపొందించారు. నిరసన కార్యక్రమాలకు సన్నాహకంగా మంగళవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఉద్యోగులు నిరసన కార్యక్రమాల పోస్టర్లు ఆవిష్కరించారు. తమ భవిష్యత్ ఆందోళనలు ఏ స్థాయిలో ఉండబోతున్నాయో అనేదానిపై సంకేతాలి చ్చారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు రాజేష్‌కుమార్, టీజీఓస్ అధ్యక్షుడు జగ్మోహన్‌రావు, ట్రెస్సా అధ్యక్షుడు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. 'సీపీఎస్ హటావో..' అంటూ నినాదించారు. బుధవారం ఉద్యోగులు విధులకు నల్లబ్యాడ్జీలతో హాజ రుకావాలని, ఈ కార్యక్రమాల్లో ఉద్యోగ లోకం మొత్తం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రూరల్ కలెక్టర్‌ను కలిసి సీపీఎస్ రద్దుపై వినతిపత్రం అందజేశారు. ఇదే పరంపర ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో కూడా కొనసాగింది.

అన్ని సంఘాల సంఘీభావం...

సీపీఎస్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనకు అన్ని ఉద్యోగ సంఘాలు మద్దతు ప్రకటించాయి. సెప్టెంబర్ ఒకటిన సీపీఎస్ ఉద్యోగులు సామూహిక సెలవు పెట్టాలని సంఘాలు పిలుపు నిచ్చినప్పటికీ ఉద్యోగ భద్రత దృష్ట్యా కొందరు ఉద్యోగులు మొగ్గుచూపడం లేదు. నిరసన కార్యక్రమాల్లో మాత్రం సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగులు మొత్తం పాల్గొంటున్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు వరంగల్ ఎంజీఎం జంక్షన్ నుంచి ప్రారంభమయ్యే ఈ ర్యాలీలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొనను న్నారు.

అర్బన్ కలెక్టరేట్‌లో నిరసన కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు



సీపీఎస్‌కు.. పాత పెన్షన్‌కు తేడా

- జీపీఎఫ్ ఉద్యోగుల నుంచి వసూలు చేసిన పీఎఫ్‌ను స్థిరమైన వడ్డీతో ఉద్యోగికి చెల్లిస్తారు. కానీ సీపీఎస్ వారికి బేసిక్, డీఏలో 10 శాతం, ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌లో మొత్తం 60 శాతం మాత్రమే చెల్లిస్తారు. దీనికి వడ్డీ ఎంత ఇస్తారన్న విషయంలో స్పష్టత లేదు.
- జీపీఎఫ్ ఉద్యోగులకు పెన్షన్ అన్నది ఉద్యోగి పూర్తి చేసిన సర్వీసును బట్టి ఉంటుంది. అందువల్ల ఎంతో కొంత మొత్తం పెన్షన్ వస్తుందని ముందుగా అంచనా వేసుకోగలం. సీపీఎస్ ఉద్యోగులకు 40 శాతం మొత్తాన్ని పెన్షన్ స్కీంలో పెట్టుబడగా పెట్టి వచ్చే రాబడిని ప్రభుత్వం పెన్షన్‌గా ఇస్తుంది. అది కూడా షేర్ మార్కెట్ విలువపై ఆధారపడి ఉంటుంది.
- జీపీఎఫ్ ఉద్యోగుల ఆర్థిక వ్యవహారాలకు ప్రభుత్వం ట్రస్టీగా ఉంటుంది. కానీ సీపీఎస్ ఉద్యోగులకు ప్రైవేట్ సంస్థలు ట్రస్టీలుగా ఉంటాయి.
- జీపీఎఫ్ ఉద్యోగులకు గ్రాడ్యుటీ ఉంటుంది. సీపీఎస్ ఉద్యోగులకు ఆ అవకాశం లేదు.
- జీపీఎఫ్ ఉద్యోగులకు సర్వీసులో 15 సంవత్సరాల తర్వాత పీఎఫ్‌లో 75 శాతం విత్ డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. సీపీఎస్ ఉద్యోగులకు సర్వీస్‌లో 10 సంవత్సరాల తర్వాత కేవలం 25 శాతం మాత్రమే విత్ డ్రా చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అది కూడా మూడుసార్లు మాత్రమే.
- జీపీఎఫ్ ఉద్యోగి కనీసం ఒక సంవత్సరం సర్వీసు పూర్తి చేయకుండా మరణించినా వారి కుటుంబానికి ప్రభుత్వ పెన్షన్ వస్తుంది. కానీ, సీపీఎస్ వారికి ఆ అవకాశం లేదు.
- జీపీఎఫ్ ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా అధికారి తొలగించిన సమయంలో ఉద్యోగికి లభించే మొత్తం పెన్షన్‌లో 2/3 వంతు పెన్షన్ పొందవచ్చు. కానీ సీపీఎస్‌లో ఆ అవకాశం ఉండదు.
- జీపీఎఫ్ ఉద్యోగులకు పీఆర్‌సీకి అనుగుణంగా పెన్షన్ పెరుగుతుంది. సీపీఎస్ వారికి ఈ అవకాశం ఉండదు.

రాష్ట్ర పరిధిలోనివి సవరించాలి



సీపీఎస్ మొత్తం తీసేయడం కేంద్రం పరిధిలోని అంశం. అయినా కొంత మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేయడానికి అవకాశం ఉంది. గ్రాడ్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ విషయంలో ఏపీ ప్రభుత్వం మాదిరిగా సవరణలు చేస్తే కొంతలో కొంత ఉద్యోగులకు ఊరట లభిస్తుంది. అదే విధంగా ఉద్యోగుల అభిప్రాయాలు కేంద్రానికి పంపించాలి.

– ఏ.జగన్మోహన్‌రావు, టీజీఓస్ జిల్లా అధ్యక్షుడు

లీవ్‌పై నిర్ణయం తీసుకోలేదు..

సీపీఎస్ పోరు ఇప్పుడే ఊపందుకుంటోంది. ఈ సమయంలో మాకు క్యాజువల్ లీవ్ అవసరం లేదు. అందుకే ఈ విషయంలో రాష్ట్ర నాయకత్వం ఆలోచన చేయలేదు. దానివల్ల సర్వీస్ పరంగా కొన్ని ఇబ్బందులు ఉంటాయి. అయితే వాడాల్సిన సమయంలో అదే కాదు అంతకు మించిన ఆదయుధాలు కూడా వాడతాం.



– పల్లె ఉదయ్‌భాస్కర్, సీపీఎస్ యూనియన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్

పోరాటం ఆగదు...



ప్రభుత్వాలు అనాలోచితంగా తీసుకొచ్చిన సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ తీసుకొచ్చే వరకు ఉద్యోగుల పోరాటం ఆగదు. అనుక్షణం అభద్రతతో కూడుకున్న వ్యవస్థలో ఉండేందుకు ఏ ఉద్యోగి సిద్ధంగా లేదు. ఈ విషయంలో మరోమాటకు తావులేదు. సీపీఎస్ రద్దయ్యే వరకు పోరు తప్పదు.

– పుల్లూరు వేణుగోపాల్, టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షుడు

రద్దు చేయాల్సిందే...



సీపీఎస్ విధానంలో ఉద్యోగులకు ఏమాత్రం భద్రత లేదు. కనీసం ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి పెన్షన్ వచ్చే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితిలో ప్రభుత్వ ఉద్యోగి అన్న ధీమాతో ఎలా బతుకుతారు. ప్రభుత్వం చేసిన తప్పు సరిదిద్దుకోవాలి. పాత పెన్షన్ పునరుద్ధరించాలి.

– కొంగర అలివేలు, టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షురాలు

సమాజ సేవే లక్ష్యంగా..

- ప్రజా చైతన్య వేదికగా మారిన 'సిటీజన్ ఫోరం'
- జిల్లాలో 100 కమిటీల ఏర్పాటు
- జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు



సిటీజన్ ఫోరం జిల్లా కమిటీ సభ్యులు

వరంగల్ క్రైం : సమాజంలో నెలకొన్న సమస్యలపై అవగాహన కల్పించి, పరిష్కార మార్గాలను చూపెట్టేందుకు ఏర్పాటైన 'సిటీజన్ ఫోరం' ప్రజలకు ఓ చైతన్య వేదికగా మారింది. 2001లో తెలంగాణ జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ ఆధ్వర్యంలో పురుడుపోసుకున్న ఫోరం సేవే లక్ష్యంగా సాగుతోంది. రాజకీయాలకు అతీతంగా సేవా దృక్పథంతో ఉన్న ఎన్జీవోలు, రిటైర్డ్ ఉద్యోగులు, సామాజిక వేత్తలు ఈ ఫోరంలో భాగస్వాములై సామాజిక కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. తమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలో సిటీజన్ ఫోరం కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో సుమారు 100 కమిటీలను ఇప్పటికే ఏర్పాటు చేశారు.

సామాజిక రుగ్మతలపై పోరాటం...

గ్రామాల్లో పెరిగిపోతున్న సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు సిటీజన్ ఫోరం ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇటీవల వరంగల్ సెంట్రల్ లైబ్రరీలో మాదకద్రవ్యాల నిర్మూలన, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నిబంధనలు, తదితర అంశాలపై ఫోరం ఆధ్వర్యంలో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ పథకాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచేందుకు ఫోరం ప్రత్యేకంగా ప్రణాళికలను తయారుచేస్తోంది.

ఫోరం ఉద్దేశం...

- సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను నిశితంగా పరిశీలించి, వాటిని పరిష్కరించుకునేందుకు మార్గాలను అన్వేషించడం.
- గ్రామాల్లో బడిఈడు పిల్లలంతా బడికి పోయే విధంగా చేయడం.
- గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు నాటడం.
- యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం.
- సాంఘిక దురాచాలకు వ్యతిరేకంగా పోరాడడం.
- ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అవగాహన కల్పించడం.
- ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో చైతన్యం నింపడం.

సమస్యల పరిష్కారానికే...

రాజకీయాలకు అతీతంగా ప్రజలను చైతన్యం చేయడానికి సిటీజన్ ఫోరం పనిచేస్తుంది. ఉమ్మడి జిల్లాలో జిల్లా, మండల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం. నిస్వార్థంగా సామాజిక సేవ చేయాలనే తపన ఉన్న వ్యక్తులను కమిటీలోకి తీసుకుంటున్నాం.

– ఉప్పుల బాలరాజు, సిటీజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

“ ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ)కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.



చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.



అధికార్ల బాగోతం

- ఉన్నతాధికారుల కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం
- ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా
- ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు
- ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్ఎంసీలో పెంచిన మొత్తం

“ బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టులోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

- **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.
- **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.
- **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.
- **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.
- **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.

అన్ని అభివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ

హసన్‌పర్తి(వర్ధన్నపేట): రాష్ట్రంలోని అన్ని వర్గాలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెంది నప్పుడు బంగారు తెలంగాణ సాధ్యమని తెలుగు రాష్ట్రాల ఓసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. అనంతరం లేఖ ప్రతులను విలేకరులకు అందజేసి మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో ఓసీలకు ఫలాలు అందకపోవడంతో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం దుర్వినియోగం కాకుండా పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. టెట్ క్వాలీపై మార్కులను ఒకే మాదిరిగా వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ఓసీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు జయపాల్‌రెడ్డి, వరంగల్ అర్బన్, రూరల్ జిల్లా, భూపాపలపల్లి జిల్లాల అధ్యక్షులు నర్సింహారెడ్డి, కొల్గూరి రాజేశ్వర్‌రావు, మందల రాజిరెడ్డి పాల్గొన్నారు.

అక్రమ వ్యాపారులపై పీడీ యాక్టు పెడతాం

గూడూరు(మహబూబాబాద్): బియ్యం, బెల్లం అక్రమ వ్యాపారం కొనసాగిస్తూ పట్టుబడిన వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని గూడూరు సీఐ బి. రమేష్‌నాయక్ అన్నారు. గూడూరులోని సర్కిల్ పోలీసుస్టేషన్ ఎదుట మంగళవారం రాత్రి పట్టుకున్న 80 క్వింటాల పీడీఎస్ బియ్యం బస్తాలు కల్గిన డీసీఎం లారీతో పాటు, అక్రమ వ్యాపారి ఎస్కే ఖలీల్ పాషాతో పాటు, డ్రైవర్ మేకల రాములు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మండలంలో కొంతమంది వ్యక్తులు రేషన్ బియ్యం, నల్లబెల్లం, పటిక అక్రమ రవాణ వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఇకపై నుంచి అక్రమ వ్యాపారస్తులు మూడోసారి పట్టుబడితే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామన్నారు. వినకుండా అక్రమ వ్యాపారం కొనసాగిస్తూ పట్టుబడితే వారిపై కఠినచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సై టి.రామారావు , హెడ్‌కానిస్టేబుల్ రమేష్, సిబ్బంది రాములు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లోకి దూసుకుపోయిన బస్సు

- త్రుటిలో తప్పిన ప్రమాదం

సంగెం: ఆర్టీసీ బస్సు పొలాల్లోకి దూసుకుపోయిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 9–30 గంటలకు కొత్తగూడెం నుంచి వరంగల్‌కు వెళ్తున్న బస్సు మండలంలోని వెంకటాపూర్ సమీపంలోని పొలాలవద్ద మూలమలుపు తిరుగుతుండగా ఎదురుగా కారు రావడంతో తప్పించే ప్రయత్నంలో పొలాల్లోకి దూసుకెళ్లింది. రోడ్‌పై కేజీవీల్స్ నడవడంతో బురద ఉండగా బస్సు టైర్లు జారడంతో ఈ ప్రమాదం జరిగింది. బస్సులో 52 మంది ప్రయాణికులు ఉన్నారు. ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరు ఊపిరిపీల్చుకున్నారు. రెండు ట్రాక్టర్లు కట్టి బస్సును బయటకు లాగడంతో గంట ఆలస్యంగా బయలుదేరింది.

కేయూలో పలు విభాగాల పరిశీలన

- రెండో రోజు కొనసాగిన న్యాక్ బృందం పర్యటన
- నేటితో ముగియనున్న తనిఖీలు

కేయూ క్యాంపస్:

కాకతీయ యూనివర్సిటీలో నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్(న్యాక్) బృందం ఏడుగురు రెండు బృందాలుగా విడిపోయి రెండోరోజు మంగళవారం పలు విభాగాలను పరిశీలించారు. క్యాంపస్‌లోని కెమిస్ట్రీ, ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్, ఇంగ్లిష్ విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాల అధిపతులు, వివిధ ప్రాజెక్టులు తదితర వివరాలను బృందాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆయా విభాగాల్లోని విద్యార్థులకు కల్పిస్తున్న ల్యాబ్స్ తదితర వసతులను పరిశీలించారు. స్పోర్ట్స్ బోర్డును సందర్శించి క్రీడాకారులకు ఏమేమి సౌకర్యాలు ఉన్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిజికల్ ఎడ్యూకేషన్‌కు సంబంధించిన విద్యార్థులు స్వాగతం పలికారు. స్పోర్ట్స్ బోర్డుకు సంబంధించిన వివరాలను సెక్రటరీ గాదె పాణి న్యాక్ బృందానికి తెలియజేశారు.

హాస్టళ్ల సందర్శన, వసతుల పరిశీలన

కేయూలోని పలు హాస్టళ్లను న్యాక్ బృందం సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించారు. ముఖ్యంగా ఉమెన్స్ హాస్టల్‌తో పాటు మెస్‌హాల్‌ను సందర్శించారు. మెస్‌లో స్టోర్‌రూమ్‌లో ఉన్న నిత్యావసరాల వస్తువులు ఎలా ఉన్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ఒక్కోగదిలో వసతికి మించి కూడా విద్యార్థినులు ఉంటున్నారనేది న్యాక్ బృందం గమనించింది. మహిళా హాస్టల్‌లో యూనివర్సిటీ అధికారులు ఇటీవలనే న్యాప్‌పిన్స్ మిషన్ ఏర్పాటు చేశారు. అది పనిచేస్తుందా అనేది పరిశీలించారు. న్యాక్ బృందం చైర్మన్ గౌతమ్ అడిగి తెలుసుకున్నారు. న్యాప్‌పిన్స్ మిషన్ తోపాటు విద్యార్థిణులు వినియోగించుకున్నాక వాటిని బయట పారేయయకుండా మరో మిషన్‌లో వేస్తే అవి కాలిపోతాయి. పరిపాలన, అకాడమిక్ ఆడిట్ ,అకౌంట్స్, యూజీసీ, సీడీసీడీన్ అకాడమిక్ అఫేర్స్ విభాగాలను కూడా పరిశీలించారు. యూనివర్సిటీ ఫైనాన్స్‌కు సంబంధించిన అంశాలను కేయూ ఫైనాన్స్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సెల్, బీసీసెల్ విభాగాలను పరిశీలించి వారు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు ఏమిటి అనేవి అడిగితెలుసుకున్నారు.



కేయూ ఉమెన్స్ హాస్టల్‌లో మెస్ హాల్‌ను పరిశీలిస్తున్న న్యాక్ పీర్ బృందం చైర్మన్ వీసీ గౌతమ్



కేయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశీలన చేస్తున్న న్యాక్ బృందం సభ్యులు

ఐక్యూఏసీ గురించి ఆరా తీసిన బృందం

రెండోరోజు న్యాక్ బృందాలు వివిధ విభాగాలను సందర్శించి పరిశీలించాక క్యాంపస్‌లోని ఇంటర్నల్ క్వాలిటి అక్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ)లో యూనివర్సిటీకి సంబంధించిన వివిధ విభాగాల డాక్యూమెంటేషన్ ఎవిడెన్స్‌ను న్యాక్ బృందం పరిశీలించింది. క్షేత్రపరిశీలన పరిశీలించిన వాటికి డాక్యూమెంటేషన్ సరిపోల్చుకుంటున్నారు. చివరిరోజు బుధవారం కేయూ ఎగ్జిట్ సమావేశంలో బృందం రిపోర్టును యూనివర్సిటీ అధికారులకు అందజేస్తారు. న్యాక్ బృందంలో మహాత్మాగాంధీ చిత్రకోట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ గౌతమ్‌తోపాటు వివిధ రాష్ట్రాల యూనివర్సిటీల సభ్యులు డాక్టర్ కన్హాయా ఆహుజా, డాక్టర్ ఏవీ సింగ్ మద్నావత్, ప్రొఫెసర్ హెచ్‌పీ పాండే, ప్రొఫెసర్ సంజీవ్‌పూరి, ప్రొఫెసర్ ఏవి గుప్తా, ప్రొఫెసర్ గౌతమ్ సన్యాల్ ఉన్నారు. బుధవారం ఇక రిపోర్టు రైటింగ్ పూర్తి చేసి పర్యటన ముగింపు కానుంది.

రైతును రాజు చేయడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్

- సంకల్ప సిద్ధికి సమష్టిగా కృషి చేద్దాం
- ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే రమేష్

మామునూరు(వర్ధన్నపేట): వ్యవసాయంలో రెండింతల అదాయాన్ని చూపి రైతును దేశానికి రాజును చేయడమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం ఖిలావరంగల్ మండలంలోని మామునూరు టీఎస్‌ఎస్పీ నాలుగో బెటాలియన్ ఆడిటోరియంలో పీవీ నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రసన్నకుమార్ అధ్యక్షతన సంకల్పసిద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడారు. ఆధునిక విజ్ఞానాన్ని రైతులకు అందిస్తూ నష్టాల నుంచి లాభాలబాటలోకి తీసుక వచ్చేందుకు సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వాలు సంయుక్తంగా చేపపట్టాయన్నారు. దేశంవ్యాప్తంగా ప్రజలు 65 శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవనం సాగి స్తున్నారని తెలిపారు. వ్యవసాయ సాగును పెంచుతూ రైతుల సంక్షేమానికి సాకారం అందించేందుకు ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. సమగ్ర వ్యవసాయ ఉత్పత్తుల తయారీకి, ఆహార ధాన్యాల సురక్షిత, నిల్వ పద్ధతులను మరింతగా పెంచేందుకు విరివిగా గిడ్డండిల నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. ఎమ్మెల్సీ మాదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు మాట్లాడుతూ పేదరికా న్ని నిర్మూలించి నవభారత నిర్మాణ కోసం మనందరం కలిసి కృషి చేద్దామన్నారు. అనంతరం ట్రెనింగ్‌లో ఉత్తమ రైతులకు ఎంపికైన వారికి ప్రశంసాపత్రాలను ఎంపీ అందజేశారు. సమావేశంలో కేంద్ర వ్యవసాయశాఖ అధికారి బి.రాజేందర్, వర్ధన్నపేట ఎంపీపీ రవీందర్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు సారంగపాణి, స్థానిక కార్పొరేటర్ చింతల యాదగిరి, సంపత్‌రెడ్డి, కమాండెంట్ సన్ని, పీటీసీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ జిల్లా అధికారి ఉషాదయాళ్, జిల్లా పశువైద్య, సంవర్ధకశాఖ అధికారి భిక్షపతి, ఆర్.ఎ.ఆర్ ఎస్. వరంగల్ అసోసి యేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ రఘురామిరెడ్డి, శ్రిప్రసాద్, శాస్త్రవేత్తలు సునీత, ఏకాంబరం, లత, సతీష్, చారి అప్పాజీ, సీహెచ్.హరికృష్ణ, టీఆర్‌ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నలుగురి పాలనలో

నలుగుతున్న తెలంగాణ

- ప్రాజెక్టుల పేరుతో కోట్లు వృథా చేస్తున్న ప్రభుత్వం
- టీడీపీ జాతీయ కార్యదర్శి 'రేవూరి'



మాట్లాడుతున్న రేవూరి ప్రకాష్‌రెడ్డి

దుగ్గొండి(నర్సంపేట):తెలంగాణ మూడేళ్ల పాలనలో నాలుగు విభాగాలు నలుగురి పాలనలో నలిగిపోతున్నాయని రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. దుగ్గొండి మండలంలోని వెంకటాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో భాగంగా కేసీఆర్ తన పిల్లలు అమెరికాలో సెటిలయ్యారు. తెలంగా ణ రాగానే దళితుడిని ముఖ్యమంత్రిని చేసి కాపలా కుక్కలా ఉంటానని చెప్పి సీఎం పీఠం ఎక్కారన్నారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో లక్షల కోట్లు ఆంధ్ర కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారన్నారు. మిషన్ భగీరథలో రూ.34 వేల కోట్ల కాంట్రాక్టును ఆంధ్రాకు చెందిన మెగా కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఇచ్చారని గుర్తుచేశారు. నర్సంపేట నియోజకవర్గంలో 1995లో తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో డీపో ్లరైడ్ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి రూ.36 కోట్ల నిధులను కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వంతో పోరాడి తీసుకువచ్చానన్నారు. 2021 వరకు ప్రతి మనిషికి 60 లీటర్ల చొప్పున నీరు అందించే పథకానికి రూ.3 కోట్లు వెచ్చించి మరమ్మతు చేసి నీరు అందించాల్సింది పోయి రూ.3 వేల కోట్లు వెచ్చిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారని ఆరోపించారు. తొలి ఉద్యమంలో 369 మంది, మలి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మబలిదానాల ఫలితంగా వచ్చిన తెలంగాణాను ఒకే కు టుంబానికి చెందిన నలుగురు దోచుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు చుక్క రమేష్, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోతు సంతోష్ నాయక్, నాయకులు బూరుగ రవీం దర్, ఎడెల్లి కిషన్‌రెడ్డి, నల్లబెల్లి సుదర్శన్, పెంచాల సతీష్, బోగి సాంబయ్య, పిలామారా వు, రత్నాకర్‌రెడ్డి, తిరుపతి, భాస్కర్, శ్రీని వాస్, వెంకన్న, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఇంకా ప్రజాస్వామ్యం రాలేదు..

- ప్రశ్నించే తత్వం పెరగాలి...
- అందరి భాగస్వామ్యంతోనే బంగారు తెలంగాణ సాధ్యం
- సిటీజన్ ఫోరం బాధ్యతలు చాలా ఉన్నాయి
- సదస్సులో జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్


సిటీజన్ ఫోరం సదస్సులో పాల్గొన్న జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్

వరంగల్: దేశానికి స్వాతంత్య్రం వచ్చింది.. కానీ, ప్రజలకు ఇంకా ప్రజాస్వామ్యం (పాలన) రాలేదని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ వీకే సింగ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలోని ఎన్ఆర్ఐ భవన్‌లో మంగళవారం సిటీజన్స్ ఫోరం అధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా స్వామ్య పాలన సాగుతున్నప్పటికీ ప్రజల హక్కులు మాత్రం అమలు కావడం లేదన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవైనప్పటికీ విభిన్న కులాలు, మతాల వల్ల ఐకమత్యం ప్రజల్లో సాధ్యం కావడం లేదన్నారు. ఈ లోపాన్ని తమకు అనుకూలంగా మార్చుకున్న రాజకీయ నేతలు కులాలు, మతాల పేరిట అధికారాన్ని చేజిక్కించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికల్లో వచ్చిన కథనాలను ఆధారంగా నంద్యాల ఎన్నికల్లో సుమారు రూ.వంద కోట్లకు పైగా వ్యయం అయినట్లు ప్రచారం జరిగిందన్నారు. ఇలాంటి రాజకీయ పరిణామాలు మారాల్సిన అవసరం ప్రస్తుతం దేశంలో నెలకొందన్నారు. కేవలం వేల రుపాయాల్లో ఒక ఎమ్మెల్యేగా ప్రజాప్రతినిధిగా గెలుపొందిన నాడే నిజమైన ప్రజాస్వామ్యం (పాలన) ప్రజలకు దక్కుతుందన్నారు. ఇందుకు సిటీజన్ ఫోరం విశేషమైన కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలకే పరిమితం కాకుండా నియోజకవర్గ, మండల స్థాయితో పాటు గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసి వారితో ప్రజల్లో అవగాహన, చైతన్యం కల్పించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం బంగారు తెలంగా ణగా మారాలంటే ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో కృషి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. సదస్సులో పాల్గొన్న సిటీజన్ ఫోరం సభ్యులు మాట్లాడుతూ మనకు ఉన్న శక్తిని గుర్తించలేక చెప్పుడు మాటాలతో మోసపోతున్నామని, ఐకమత్యంగా ఉంటే ఏ సమస్యనైనా పరిష్కారం చేసుకోవచ్చన్నారు.

వచ్చే బడ్జెట్‌లో రూ.30 కోట్లు...

తెలంగాణ జైళ్లను అవినీతి రహితంగా మార్చేందుకు కంకణం కుట్టుకున్నామని వీకే సింగ్ తెలిపారు. ఇందుకు ముందుగా జైలుకు వచ్చే నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చే కార్యక్రమం చేపట్టి తాము విజయం సాధించామని చెప్పారు. ఇందుకు అవసరమైన నిధులను తమ జైళ్లలో ఉన్న వాటితో సమకూర్చుకున్నామన్నారు. తమ ప్రగతిని చూసిన ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో రూ.30 కోట్లు కేటాయించేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిధులతో జైళ్లను సైనిక్ స్కూళ్లగా మార్చి వచ్చిన ప్రతి ఖైదీని ప్రయోజకుడిగా తీర్చిదిద్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ మందారపు సంపత్, డిప్యూటీ సూపరింటెండెంట్ జి.ఎం శ్రీనివాస్, జైలర్ అశోక్‌రెడ్డి, డిప్యూటీ జైలర్ ఆర్.శ్రీనివాస్, సిటీజన్ ఫోరం అర్బన్ కమిటీ సభ్యులు పరుశరాములు, గిల్దార్ సుల్తానా, బాలరాజు, నరేష్, వీరభద్రరావు, మంజుల, రమాదేవి, ఉమేందర్, యాకుబ్‌పాషా పాల్గొన్నారు.

బేరమాడి.. దోచేసి..

- నలుగురు అంతర్ జిల్లా దొంగల అరెస్ట్
- పరారీలో మరో ఇద్దరు
- రూ.4 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- కరీంనగర్, వరంగల్ జిల్లాలో ముఠా సభ్యులపై కేసులు


సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ యాదగిరి

ఆలేరు : విలువైన వస్తువులు విక్రయించే దుకాణాలనే టార్గెట్‌గా చేసుకుంటారు.. ఆటోను తీసుకుని కొనుగోలు చేసేందుకు దుకాణానికి వెళ్తారు.. యజమానిని మాటల్లో పెట్టి వస్తువులను కొనుగోలు చేస్తామని కొందరు బేరమాడతారు.. ఇంకొందరు చాకచక్యంగా విలువైన వస్తువుల కాటన్లను అపహరించి.. ఆటోలో సర్దేస్తారు.. అదీ కుదరకపోతే రాత్రి పూట వచ్చి దర్జాగా చోరీకి పాల్పడి ఉడాయిస్తారు.. ఇదీ.. ఆలేరు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసిన అంతర్ జిల్లా దొంగల ముఠా తీరు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ యాదగిరి కేసు వివరాలను వెల్లడించారు. వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండలం ఏబీతండా, సోమారం తండాకు చెందిన మాలోతు రాములు, బానోతు భాస్కర్, గుగులోతు రమేశ్, బానోతు సురేశ్, మాలోతు శంకర్, హర్యావత్ బాలులు ఓ ముఠాగా ఏర్పడ్డారు. కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆరేళ్లుగా చోరీలకు పాల్పడుతున్నారు.

ఆలేరులో 24న..

దొంగల ముఠా సభ్యులు ఈ నెల 24వ తేదీన ఆలేరుకు వచ్చారు. పట్టణంలో రెక్కి నిర్వహించి శ్రీ లక్ష్మీనర్సింహ్మా ఫర్టిలైజర్స్ గోదాంలో చోరీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఆటోతో సహా గోదాం వద్దకు వెళ్లి ముగ్గురు గుమాస్తా పల్లె శ్రీకాంత్‌ను మాటల్లో పెట్టారు. మరో ముగ్గురు గోదాం షట్టర్‌ను పైకి లేపి 8 పురుగుల మందు కాటన్లను ఆటోలో వేసుకుని ఉడాయించారు.

28న మరోసారి వచ్చి..

అదే తరహాలో ఈ నెల 28న కూడా ముఠా సభ్యులు గోదాం వద్దకు వచ్చారు. పురుగుల మందు కాటన్లను ఎత్తుకెళ్లిన వారిల్లో ఇద్దరు గుమాస్తా శ్రీకాంత్‌తో మాట్లాడుతుండగా మరో ఇద్దరు పని కానిచ్చేందుకు సిద్ధమయ్యారు. అనుమానించిన గుమాస్తా వెంటనే విషయాన్ని యజమాని, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే అక్కడికి చేరుకున్న ఎస్సై నర్సింహులు నలుగురు దొంగలను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారు. చోరీకి పాల్పడిన రూ. 4 లక్షల విలువైన పురుగుల మందు కాటన్లు, ఆటోను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ వివరించారు. వీరిలో మాలోతు శంకర్, హర్యావత్ బాలు పరారీలో ఉన్నారని తెలిపారు.

అక్కడ కూడా..

ఈ ముఠా సభ్యులు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్, మట్వాడ, వరంగల్ జిల్లాలో హన్మకొండ, కాజీపేట్ తదితర పట్టణాల్లో కూడా చోరీలకు పాల్పడ్డారని తెలిపారు. కేసులు నమోదు కావడంతో జైలుకు వెళ్లిన ఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఏసీపీ సాధుమోహన్‌రెడ్డి, యాదగిరిగుట్ట సీఐ అంజనేయులు, ఆలేరు ఎస్సై నర్సింహులు ఉన్నారు. నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులకు డీసీపీ రివార్డు ప్రకటించారు.

ఊడిన గూడ్స్ రైలు బోగీల కప్లింగ్

గార్ల (ఇల్లందు) : గూడ్స్ రైలు బోగీల మధ్యలో కప్లింగ్ ఊడిపోయిన ఘటన మంగళవారం గార్ల రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. కాజీపేట నుంచి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు గార్ల సమీపంలోని పాకాల ఏటి బ్రిడ్జిపైకి రాగానే రైలు బోగీల మధ్యలో కప్లింగ్ తెగిపోయింది. దీంతో సగం బోగీలు గార్ల రైల్వేగేట్ వరకు రాగా, మిగతా సగం బోగీలు పాకాల ఏటి బ్రిడ్జిపై నిలిచిపోయాయి. వెంటనే గార్డ్ అప్రమత్తమై డ్రైవర్‌కు వాకీటాకీ ద్వారా విషయాన్ని తెలిపాడు. దీంతో డ్రైవర్ గూడ్స్ రైలును వెనక్కు తీసుకెళ్లి బోగీలను కప్లింగ్ చేసుకుని వెళ్లిపోయారు. 30 నిమిషాలు గూడ్స్ రైలు నిలిచిపోవడంతో పుష్‌పుల్ రైలుకు 30 నిమిషాల ఆలస్యమైంది.

దేశరాజ్‌పల్లి సర్పంచ్ చెక్‌పవర్ రద్దు

హన్మకొండ అర్బన్ : జిల్లాలోని కమలాపూర్ మండలం దేశరాజ్‌పల్లి గ్రామ సర్పంచ్‌కు చెక్ పవర్ రద్దు చేస్తూ డీపీఓ మహమూది ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జిల్లా పంచాయతీ అధికారి నుంచి వెలువడే వరకు పంచాయతీకి సంబంధించిన నిధులు విడుదల చేయకూడదని అందులో పేర్కొన్నారు. పంచాయతీ నిధుల వచ్చిన ఆరోపణలపై జరిపిన విచారణ నివేదిక ఆధారంగా రూ.7.17 లక్షలు దుర్వినియోగమైనట్లు గుర్తించామని డీపీఓ తెలిపారు. సర్పంచ్‌తో పాటు నిధుల దుర్వినియోగం సమయంలో కార్యదర్శులుగా పనిచేసిన శ్రీనివాసస్వామి, లక్ష్మణ్, శ్రీనివాస్‌లకు సంజాయిషీ నోటీసులు ఇచ్చినట్లు డీపీఓ తెలిపారు.

ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు


లొంగిపోయిన మావోయిస్టులను చూపుతున్న పోలీసులు

ఏటూరునాగారం : మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా దళ కమాండర్, మరో సభ్యురాలు మంగళవారం లొంగిపోయినట్లు ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. ఈ మేరకు ఏఎస్పీ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. మిలిషియా ప్లాటూన్ సెక్షన్ కమాండర్‌గా పనిచేస్తున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఊసూరు తాలుకా సింగన్‌పల్లి గ్రామానికి చెందిన గొత్తికోయ గిరిజనుడు సోడియ లక్కు, మిలీషియా సభ్యురాలు సింగన్‌పల్లి గ్రామానికే చెందిన సోడి లక్ష్మి మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం లేక సాధారణ జీవితం గడపాలని నిర్ణయించుకుని బయటకు వచ్చినట్లు తెలిపారు. లక్కు ఊసూరు ప్రభుత్వ హైస్కూల్‌లో 9వ తరగతి వరకు చదువుకున్నాడని, మావోయిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడై 2011లో ఊసూరు ఎల్ఓఎస్ కమాండర్ సోముడు ఆధ్వర్యంలో సీపీఐ (మావోయిస్టు) పార్టీలో చేరాడని తెలిపారు. 2013 సింగం వద్ద పోలీసులపై అంబుష్ వేసిన ఘటన, 2016 జూన్‌లో పాపురుగూడెం దగ్గర పోలీసులలో జరిగిన ఎదురు కాల్పుల ఘటన, 2016 సెప్టెంబర్‌లో తుమ్మిరెల్ వద్ద పోలీసులపై ఎదురు కాల్పుల ఘటన, 2017 జూన్‌లో సోడి భీమాను పోలీసు ఇన్‌ఫార్మర్ నెపంతో హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నాడని వివరించారు. అలాగే సోడి లక్ష్మి ఊసూరు ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి వరకు చదువుకుందని, ఆ సమయంలోనే మావోయిస్టుల పాటలకు ఆకర్షితురాలై 2016 ఆగస్టులో ఊసూరు దళకమాండర్ ఆధ్వర్యంలో సీపీఐ (మావోయిస్టు) మిలీషియా సభ్యురాలిగా చేరిందని తెలిపారు. లక్ష్మికి కూడా పలు ఘటనల్లో భాగస్వామ్యం ఉందన్నారు. సమావేశంలో వెంకటాపురం సీఐ రవీందర్, ఎస్సై కుమార్ ఉన్నారు. కాగా, తమ సిద్ధాంతాలపై నమ్మకం లేక బయటకు వచ్చినట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు.

35 మందికి డీటీలుగా పదోన్నతి

- త్వరలో పోస్టింగ్‌లు

హన్మకొండ అర్బన్: రెవెన్యూ శాఖలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ ప్రదేశాల్లో పని చేస్తున్న 35 మంది సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ తహసీల్దార్లుగా పదోన్నతి కల్పిస్తూ అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలి కాట ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పదోన్నతి పొందిన వారికి త్వరలో ఉమ్మడి జిల్లా పరిధిలో పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు. పదోన్నతి పొందిన వారిలో పి.సాంబశివుడు మహబూబాబాద్ కలెక్టరేట్, డి.వీరభద్రప్రసాద్ ఆర్ఐ ఏటూనాగారం, టి.సరితరాణి ఎస్సారెస్పీ జనగామ, టి.దయానందం, సీనియర్ అసిస్టెంట్ బచ్చన్నపేట, జి.ఉమారాణి రూరల్ డీఎస్ఓ ఆఫీస్, జి.దేవ సీనియర్ అసిస్టెంట్ కొడకండ్ల, వి.శైలజ కంతపపల్లి ప్రాజెక్ట్, సీహెచ్.సుధాకర్ సీనియర్ అసిస్టెంట్ దామెర, ఎస్.రాజారేణుక సీనియర్ అసిస్టెంట్ గీసుకొండ, డి.నవీన్‌కుమార్ జనగామ ఆర్డీఓ ఆఫీస్, యూసఫ్ ఖురేషి కంతనపల్లి ప్రాజెక్ట్, సీహెచ్.శంకర్ సీనియర్ అసిస్టెంట్ పాలకుర్తి, జి.నాగేంద్రప్రసాద్ ఎస్సారెఎస్పీ, జె.వీరన్న సీనియర్ అసిస్టెంట్ నెల్లికుదురు, కె.రేణుక సీనియర్ అసిస్టెంట్ వరంగల్, టి.శ్రీలత జనగామ కలెక్టరేట్, పి.ఎల్లయ్య జయశంకర్ కలెక్టరేట్, ఎం.రాజప్రకాష్ జయశంకర్ కలెక్టరేట్, కె.రాజ్‌కుమార్ నర్సంపేట ఆర్డీఓ ఆఫీస్, టి.శ్రీనాద్ సీనియర్ అసిస్టెంట్ నల్లబెల్లి, డి.వెంకన్న సీనియర్ అసిస్టెంట్ గూడూరు, జి.నాగేశ్వర్‌రావు సీనియర్ అసిస్టెంట్ దేవరుప్పుల, యు.నర్సయ్య సీనియర్ అసిస్టెంట్ ఖానాపూర్, ఆర్.సత్యనారాయణ సీనియర్ అసిస్టెంట్ నెక్కొండ, వి.కృష్ణవేణి సీనియర్ అసిస్టెంట్ చిల్పూర్, జి.వేణుగోపాల్ జేసీఆర్‌జీఎల్ఐపీ, వై.విజయశ్రీ రూరల్ కలెక్టరేట్, జి.సంజీవ సీనియర్ అసిస్టెంట్ కొడకండ్ల, జి.ప్రభావతి రూరల్ కలెక్టరేట్, ఎం.డి సుబానుద్దీన్ రూరల్ కలెక్టరేట్, కె.సంతోష్‌కుమార్ అర్బన్ కలెక్టరేట్, జి.సుమన్ ఎస్సారెస్పీ, ఎస్.డి సర్వర్ ఆర్ఐ ఏటూరునాగారం, ఏ.రాజేష్ ఖన్నా ఆర్డీఓ ఆఫీస్ నర్సంపేట, జయశంకర్ జిల్లా కలెక్టరేట్‌కు చెందిన ఎస్.విఠలేశ్వర్ ఉన్నారు.



వెండి తెర



భూపాలపల్లి:

ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక

ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:

శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:

అన్నపూర్ణ – జయ జానకీ నాయక

పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శిగా హన్మంతు



చిట్యాల : పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శిగా మండల కేంద్రం లోని ఏలేటి రామయ్యపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న వెల్దండి హన్మంతు ఎన్నికయ్యారని మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుసునపు కిరణ్‌కుమార్, కందకట్ల రాము మంగళవారం విలేకరులతో తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు హన్మంతు కృతజ్ఞతలు తెలిపారు.

వీహెచ్‌జేవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నర్సింగరావు



పరకాల: వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (వీహెచ్‌జేవీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా లాసని నర్సింగరావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి అంజయ్య తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశాల్లో భూపాలపల్లి జిల్లా నుంచి లాసని నర్సింగరావును ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ తన ఎన్ని కకు సహకరించిన జాతీయ కన్వీనర్ తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి అంజయ్య, నాయకులు దైనంపల్లి మల్లికార్జున్, గజ్జి పైడి, ఎండీ.మున్నా, వి.తిరుపతి, రాజుకు నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓపెన్‌కాస్టు గనుల ఏర్పాటుతో నష్టపోయిన నేతకాని కులస్తులను అన్ని విధాలుగా ఆదుకొని తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని నేతకాని హక్కుల పోరాట చైతన్య సమితి రాష్ట్ర మహిళ యాత్ విభాగం అధ్యక్షురాలు బీరెల్లి నిర్మల డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గడ్డిగానిపల్లి గ్రామంలో మంగళవారం నేతకాని కులస్తుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ కేటికే ఓసీపీ –1,2 గనుల ఏర్పాటుతో భూములు కోల్పోయిన వారందరికి నష్టపరిహారం చెల్లించటంతో పాటు, నిరాశ్రయులవుతున్నందున ప్రతి కుటుంబానికి రెండు గుంటల నివేశన స్థలాన్ని అందజేయాలన్నారు. నాయకులు దర్శనాల శ్యాంసుందర్, బౌతు మురళికృష్ణ, దుర్గం శ్యాం, అనపర్తి సారమ్మ, జడల శంకరమ్మ పాల్గొన్నారు.

ఛీ..ఆర్‌పల్లి రోడ్డు..!

చిట్యాల: మండలంలోని నవాబుపేట గ్రామ శివారులోని చింతకుంటరామయ్యపల్లి (సీఆర్‌పల్లి) గ్రామంలో అంతర్గతరోడ్లు అధ్వానంగా మారాయి. చినుకు పడితే చాలు బురదమయమవుతున్నాయి. అందుకు తోడు మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా కాలువ తవ్వి మట్టిని రోడ్డు పైనే పోసి వదిలేశారు. దీంతో వర్షానికి రోడ్డు మరింత బురదగా మారి వాహనాలు దిగబడిపోతున్నాయి.



సీఆర్‌పల్లిలో బురదతో పేరుకుపోయిన రోడ్డు, దిగబడిన వాహనం

సింగరేణి ఏరియా క్రీడా కమిటీ నియామకం

కోల్‌బెల్ట్: భూపాలపల్లి ఏరియా సింగరేణి క్రీడా కమిటీని 2017–18 క్రీడా సంవత్సరానికి గాను నియమించినట్లు అధికార ప్రతినిధి డాక్టర్ ఎం రాజేంద్రకుమార్ వెల్లడించారు. ఏరియా స్థాయి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పలు క్రీడల కోసం కెప్టెన్‌లను నియమించినట్లు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పి కొండయ్య (జనరల్ మేనేజర్), ఉపాధ్యక్షుడిగా పద్మనాభరెడ్డి (ఎస్‌ఓటు జీఎం), ఛీఫ్ కోఆర్డినేటర్‌గా ఎం రాజేంద్రకుమార్ (పర్సనల్ మేనేజర్), గౌరవ కార్యదర్శిగా ఎండీ మధార్‌సాహెబ్ (వెల్ఫేర్ అఫీసర్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా పర్సశ్రీనివాస్ (స్పోర్ట్స్ సూపర్‌వైజర్), కో–ఆర్డినేటర్‌గా బానోతు రమేష్ (కేటికే 6 ట్రామర్)లు నియమించబడినట్లు ప్రకటించారు. కాగా పలు క్రీడలకు కెప్టెన్‌లుగా నియమించటం జరిగిందన్నారు. పుట్‌బాల్–కే రాజ్‌కుమార్ (కేటికే 6 ఫిట్టర్), హాకీ–ఖధీర్ ఆహ్మద్ (కేటికే ఓసీపీ–జనరల్ మజ్దూర్), క్రికెట్–ఎండీ మన్సూర్‌ఖాన్(కేటికే 1 బదిలీ వర్కర్), కబడ్డీ–పాక శ్రీనివాస్ (జనరల్ మజ్దూర్ జీఎం ఆఫీస్), బాస్కెట్ బాల్–కే చంద్రశేఖర్ (కేటికే 5 ఫిట్టర్), వాలిబాల్–కే రాంబాబు (కేటికే 6 జనరల్ మజ్దూర్), బ్యాడ్మింటన్–మేడ మల్లేష్ (ఎస్అండ్‌పిసి), లాన్‌టెన్నిస్–వైతిరుమల్ (కేటికే 6 హాలర్ ఆపరేటర్), షటిల్–సారంగపాణి (ఎస్అండ్‌పిసి), టేబుల్ టెన్నిస్–ఆకుల శ్రీనివాస్(సీనియర్ అసిస్టెంట్), క్యారమ్స్–ఎండీ అఫ్జల్ (కేఎల్‌పీ జనరల్ మజ్దూర్), చెస్–జి రాజ్‌కుమార్ (ఫిట్టర్, సివిల్), బాడీ, పవర్, వెయిట్ లిఫ్టింగ్–కే సమ్మయ్య(కేటికే 5 కోల్‌కట్టర్), స్విమ్మింగ్–రాజేశ్వర్‌రావు(కేటికే 6 ట్రామర్), అథ్లెటిక్స్–కత్తెరశాల (కేటికే 8 పంప్ ఆపరేటర్), కల్చరల్–జి రవి, ఉమన్ రిప్రజెంటేటివ్ –జే రమణి, జనరల్ కెప్టెన్–జి నాగేశ్వర్‌రావులను నియమించినట్లు అధికార ప్రతినిధి రాజేంద్రకుమార్ ప్రకటించారు.

ఏరియాలో సాగిన స్వచ్ఛ్ పక్వాడ

కోల్‌బెల్ట్: సింగరేణిలో ఈనెల 16 నుంచి 31 వరకు చేపట్టిన స్వచ్ఛ పక్వాడలో భాగంగా భూపాలపల్లి ఏరియాలో మంగళవారం రెండో రోజు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఏరియాలోని కేటికే 1వ గని వద్ద చేపట్టిన కార్యక్రమంలో ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. గని ఆవరణలో గల చెట్లను తొలగించి, మురుగు కాలవలను శుభ్రం చేశారు. కేటికే 1వ గని వద్ద జరిగిన కార్యక్రమానికి గ్రూప్ ఆఫ్ ఏజంట్ కే వెంకట్రామరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జీఎం పి కొండయ్య, ఎస్‌ఓటు జీఎం పద్మనాభరెడ్డితో పాటు సింగరేణి అధికారులు, గుర్తింపు సంఘం నాయకులు పాల్గొన్నారు. అనంతరం సింగరేణి అతిథి గృహం నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా స్టేడియం వరకు విద్యార్థులు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు.



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న అధికారులు

కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేయాలి

ఏరియా జీఎం పి.కొండయ్య

కోల్‌బెల్ట్(భూపాలపల్లి): కాలుష్య రహిత సమాజం కోసం సింగరేణి ఉద్యోగులు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం పి కొండయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండవ రోజు స్వచ్ఛ్ పక్వాడను చేపట్టారు. ఏరియాలోని కేటీకే 1వ గనిలో పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా పట్టణంలో భ్యారీ ర్యాలీ నిర్వహించగా, సుభాష్ కాలనీలోని స్కౌట్ డెన్‌లో సింగరేణి అధికారులు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం పద్మనాభరెడ్డి, పర్సనల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల సంఘం డివిజన్ అధ్యక్షుడిగా రవీందర్



కోల్‌బెల్ట్: తెలంగాణ సింగరేణి భూ నిర్వాసిత ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం భూపాలపల్లి డివిజన్ అధ్యక్షుడిగా జాడీ రవీందర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జే శంకర్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మండలంలోని గడ్డిగనిపల్లి గ్రామానికి చెందిన రవీందర్ ప్రభావిత గ్రామాల ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నందున ఈ నియామకం చేపట్టినట్లు ప్రకటించారు.

పహాణీ మార్పులపై గ్రామసభ

టేకుమట్ల: మండలంలోని వెలిశాల గ్రామంలో మంగళవారం భూముల పహాణీ మార్పులపై గ్రామ సర్పంచ్ నాజీరిన్‌పర్వీన్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. వీఆర్‌ఓ సుష్మిత గ్రామంలోని రైతుల భూములకు సంబంధించిన పహాణీలో ఉన్న పేర్లను చదివి గ్రామస్తులకు వినిపించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

భూపాలపల్లి రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్, అధికారులు, కార్మికులు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్, ప్రగతిభవన్ కార్యాలయాల్లో పోస్టర్ ఆవిష్కరించారు.

జోన్ గైడ్..

నేడు స్పీకర్ రాక

రేగొండ: మండలంలోని చెన్నాపురం, కొడవటంచ గ్రామాల్లో ఐదు లక్షలతో నిర్మించిన ముదిరాజ్ భవనాలను ప్రారంభించేందుకుగాను స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి నేడు (బుధవారం) రానున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోడెం ఉమేష్ గౌడ్ తెలిపారు.

టీమాస్ ఫోరం సమావేశం..

కోల్‌బెల్ట్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీమాస్ ఫోరం సన్నాహక సమావేశాన్ని నేడు(బుధవారం) నిర్వహించడం జరగుతుందని జిల్లా సమన్వయ కర్త బొట్ల చక్రపాణి, బందు సాయిలు వెల్లడించారు. మంగళవారం స్థానిక శ్రామిక భవనంలో కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా కమిటీని ఏర్పాటు చేయటంలో భాగంగా పట్టణంలోని సుభాస్‌కాలనీ వద్ద గల సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో బుధవారం జిల్లా సమావేశాన్ని ఉదయం 10.30లకు ఏర్పాటు చేయనున్నట్లు చక్రపాణి, సాయిలు తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

భూపాలపల్లి రూరల్: సీపీఎస్‌ను రద్దు చేయాలని సెప్టెంబర్ 1న టీపీయూఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కోట రామకృష్ణ ఉద్యోగులను కోరారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు గోనే రవీందర్, మేనక, తిరుపతి, నర్సింహచారిలు పాల్గొన్నారు.

'ఎంఆర్' టీకాలు వేయించాలి

చిట్యాల : తట్టు, అమ్మతల్లి నివారణ టీకాలను వేయించాలని ఒడితల పీహెచ్‌సీ డాక్టరు దీపక్ కోరారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు టీకాలు వేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాంతకమైన మిజిల్స్, రుబెల్లా వ్యాధులను నివారించేందకు ఎంఆర్ టీకాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడం అందరి బాధ్యత

చిట్యాల: వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు మొక్కలు దోహదపడుతాయని, అందుకోసం మొక్కలు నాటడం అందరు బాధ్యతగా తీసుకోవాలని ఎస్సై స్వామి కోరారు. మంగళవారం మండలంలోని నవాబుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో 100 మొక్కలను నాటారు. ఉపాధ్యాయుడు సదయ్య, నాయకులు పర్లపల్లి భద్రయ్య, ఓదెలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మొగుళ్లపల్లి: మండలంలోని ఇస్సిపేట గ్రామంలోని 7 వార్డులో సీసీ రోడ్డు గుంతలుగా మారి వర్షపు నీరు నిలుస్తుందని, దీంతో దోమల విపరీతంగా పెరిగి వార్డులోని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వార్డు ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. వినతి పత్రం అందించిన వారిలో బాలరెడ్డి, రమేష్, కుమార్, విజేందర్‌లు ఉన్నారు.

ఇంటర్వ్యూ



గణేష్,
మండల వ్యవసాయశాఖ అధికారి
అంశం: పత్తి రైతులకు సూచనలు



భూపాలపల్లి రూరల్:

ప్రశ్న: ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకుగణంగా పత్తి రైతులకు మీరు ఇచ్చే సూచనలు ?

జవాబు: వర్షాలు కురుస్తున్నాయి. కాబట్టి రైతులు పంటచేలల్లో నీటిని నిల్వ ఉంచరాదు

ప్రశ్న: మండలంలో పత్తి పంటలు ఎలా ఉన్నాయి.

జవాబు: మండలంలోని పత్తి పంటలకు వేరుకుళ్ల తెగులు ఎక్కువగా వ్యాపిస్తుంది.

ప్రశ్న: నివారణ మార్గాలు ఎమిటి?

జవాబు: దీనికి మొదలు తెగులు సోకిన మొక్కను చేను నుంచి వేరు చేయాలి. చాలా దూరంలో పడవేయాలి. ఉన్న మొక్కలకు కాఫర్ ఆక్సిన్ క్లోరైడ్, లేదా కాఫర్ హైడ్రాక్స్‌డ్‌ను 1 లీటరు నీటిలో 3 గ్రాముల మందును కలిపి మొక్కల మొదట్లో పోయాలి.

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్టంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం


48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3



Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali


13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



సెప్టెంబర్ 1 నుంచి 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

SAKSHI edge

హన్మకొండ చౌరస్తా: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా...ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా... కెరీర్ లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా... ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగల గడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇం గ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు 'సాక్షి' ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న 'సాక్షి' ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా... స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్ఛారణ, మాట్లాడడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామ ర్‌పైనా అవగాహన కలిగిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీరియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారి కి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

కోర్సు కొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ : 01-09-2017
వేళలు : సాయంత్రం 5-00 గం॥ల నుంచి 7-00 గం॥ల వరకు
కోర్సు ఫీజు : రూ. 3,900
వివరాలకు ఫోన్ నంబర్ : 96035 33300, 95055 14424 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ)లో లేదా
sakshiedge@gmail.com**కు మెయిల్ చేయొచ్చు.**

Classes at : SHINE HIGH SCHOOL,
Near Life Line Hospital,, Old Bus Depot Road, Ramnagar, Hanamkonda.

Registration at : SAKSHI CITY OFFICE,
Advocates Colony-1, Near S.R. Womens Degree College, Hanamkonda.

'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

నేటితో రిజిస్ట్రేషన్లకు ముగియనున్న గడువు


సాక్షి మైత్రి మహిళ

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఆసక్తి గల మహిళలు ఈనెల 30వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ-ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేనెడ్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

భూసర్వేకు సహకరించాలి

ఆర్డీఓ వీరబ్రహ్మచారి

కాటారం: వేలాది ఎకరాలకు సాగు నీరందించడం కోసం ప్రభుత్వం నిర్మించతలపెట్టిన అన్నారం బ్యారేజ్ నిర్మాణానికి రైతులు, భూనిర్వాసితులు, పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలని భూపాలపల్లి ఆర్డీఓ వీరబ్రహ్మచారి కోరారు. మేడిగడ్డ ప్రాజెక్ట్ పరిధిలోని అన్నారం బ్యారేజ్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న గుండ్రాత్‌పల్లి గ్రామాన్ని మంగళవారం ఆర్డీఓ, ఎస్డీసీ నర్సయ్య, ప్రాజెక్ట్ అధికారులు సందర్శించారు. అనంతరం భూసేకరణ సంబంధిత అంశంపై రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ చట్ట ప్రకారం అవసరమైతే భూములను ఎలాగైనా సేకరించవచ్చని కానీ ప్రభుత్వం, అధికారులు అలా చేయ డం లేద ని స్పష్టం చేశారు. సర్వే చేసిన అనంతరం ఎంత భూములు అవసరమవుతాయో స్పష్టత వస్తుందని అప్పటి వరకు రైతులు సంయమనం పాటించాల ని సూచించారు. సర్వే వివరాలను ప్రదర్శిస్తామని ఎవరికీ ఏ అనుమానం ఉన్న నివృత్తి చేసుకోవచ్చన్నారు. పరిహారం స్పష్టత ఇవ్వకుంటే ఊరుకునేది లేదని అధికారులతో రైతులు వాగ్వాదానికి దిగారు. తమకు న్యాయం జరిగే వరకు ఎలాంటి సర్వే నిర్వహించొద్దని భీష్మించారు. తహసీల్దార్ శ్రీనివాసచార్య, ఎస్సై టి.కిరణ్, ఈఈ మల్లికార్జునప్రసాద్ ఉన్నారు.



బొగ్గు గనుల్లో ఎన్నికల సందడి

కోల్‌బెల్ట్ ప్రాంత ప్రతినిధులకు సవాల్‌గా మారనున్న గుర్తింపు సంఘం ఎన్నికలు

టీబీజీకేఎస్ గెలిస్తేనే జనరల్ ఎన్నికల్లో సీట్ల కేటాయింపులు

ఎన్నికలపై కార్మికుల చర్చోపచర్చలు • నేడు ఓటర్ల జాబితా విడుదల

సింగరేణి(కొత్తగూడెం):

రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఈ గెలుపోటములే ప్రధానంగా మారనున్న క్రమంలో ముఖ్యమంత్రి సింగరేణి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలకు సంబంధించిన రిపోర్టును ఏరోజుకారోజు వివరించాలని కూడా సూచించినట్లు తెలిసింది. బుధవారం యాజమాన్యం ఓటర్ల జాబితాను ప్రకటించనుంది. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని సెప్టెంబర్ 6 లోపు తెలిపిన తరువాత ఈ ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు సమాచారం. ఒక్కొక్క ఏరియాకు ఇద్దరు ఎమ్మెల్యేలతోపాటు, ఇద్దరు మంత్రులను ప్రచార బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతోపాటు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు కూడా ఎన్నికల బాధ్యులను నియమించాయి. వీరి బాటలోనే హెచ్ఎంఎస్ కూడా అడుగులు వేస్తుంది. మంత్రులు, నాయకులు, ఎమ్మెల్యేలు, అది నాయకులు ప్రచారానికి వస్తున్న నేపథ్యంలో యూనియన్ నాయకుల్లో ఆశలు పెరుగుతున్నాయి. సింగరేణిలో తమ యూనియనే గెలుస్తుందంటే, తమకే అన్ని ఏరియాల్లో బలం ఉందని చెప్పుకునే స్థాయికి నాయకులు చేరారు.



సింగరేణి కార్మికులు

సింగరేణిలో అక్టోబర్ 5న జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయా ఏరియాల ప్రజాప్రతినిధులకు బాధ్యతలను అప్పగించింది. ఆయా ఏరియాల్లో విజయం చేకూరేలా ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాల్లోని ప్రజాప్రతినిధులకు ఒక సవాల్‌గా మారింది. బుధవారం ఓటర్ల జాబితా ప్రకటించనుండటంతో గనుల్లో ఎన్నికల సందడి మొదలైంది.

చర్చనీయాంశంగా గుర్తింపు ఎన్నికలు

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి టీబీజీకేఎస్ విజయం సాధిస్తుందంటే, కాదని మరికొందరు అంటున్నారు. ఇవన్ని ఏం కాదు ఈసారి ఎన్నికల్లో ఎవరికీ కాకుండా ఒక కొత్త యూనియన్‌కు అవకాశం ఇద్దామని మరికొందరు కార్మికులు చర్చించుకుంటున్నారు. కార్మికులను ఎవరిని మందలించినా ఎన్నికలపైనే చర్చో పచర్చలు సాగుతున్నాయి.

మార్పు కోరుతున్న కార్మికులు

సింగరేణిలో గతంలో జరిగిన ఎన్నికల్లో నాలుగు పర్యాయాలు జాతీయ సంఘానికి పట్టం కట్టగా, ఒకసారి ప్రాంతీయ కార్మిక సంఘానికి పట్టం కట్టారు. ఒక యూనియన్ గాంధేయవాద సిద్ధాంతం కాగా, మరొక యూనియన్ వామపక్షాల యూనియన్, తెలంగాణలో అతిపెద్ద సంస్థయిన సింగరేణిలో ఆంధ్రా పాలకుల నిరంకుశపాలనకు విముక్తి పేరుతో కార్మికులు ఓట్లతో ఎన్నికైన సంఘం అంతర్గత కలహాలతో కాలం గడిపిందని, ఈసారి వారెవరికీ కాకుండా కొత్త యూనియన్‌కు పట్టం కట్టాలని కార్మికవర్గం ఆలోచిస్తుంది. నిత్యం కార్మికుల పక్షాన ఉంటూ ఏ రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధాలు లేకుండా, కార్మికుల సమస్యలే తమ సమస్యలుగా భావించి, వారసత్వ ఉద్యోగాలు, కార్మికులకు సొంత ఇల్లు పథకం అమలు చేస్తారని పూర్తి స్థాయిలో హామీలు ఇచ్చే వారికి ఓట్లు వేద్దామని కార్మికులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

2012లో ఎవరి బలం ఎంత?

- 1998లో సింగరేణిలో గుర్తింపు సంఘం మొదటిసారిగా జరిగాయి. మొదటి, రెండో దఫా (2001)లో కూడా ఏఐటీయూసీ ఐఎన్‌టీయూసీపై విజయం సాధించింది.
- 2003లో ఏఐటీయూసీపై ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది.
- 2007లో తిరిగి ఏఐటీయూసీ గెలిచింది.
- 2012లో మాత్రం టీబీజీకేఎస్ గెలిచింది. మొత్తం 11 ఏరియాలలో 2 ఏరియాలు ఏఐటీయూసీ, 2 ఏరియాలు ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ 2 ఏరియాల్లో విజయం సాధించగా, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం 5 ఏరియాల్లో విజయం సాధించి గుర్తింపు సంఘంగా ప్రాతినిధ్యం వహించింది.

పరిసరాల పరిశుభ్రతకు పాటు పడాలి

జీఎం విజయబాబు



చెత్తను తొలగిస్తున్న జీఎం విజయబాబు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): పరిసరాల పరిశుభ్రతలో సింగరేణి సంస్థలోనే ఏరియాను నంబర్‌వన్‌గా నిలపాలని ఆర్జీ–2 జీఎం విజయబాబు పేర్కొన్నారు. మంగళవారం ఓసీపీ–3 కృషిభవన్‌లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ పక్వాడలో పాల్గొన్నారు. డాయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పరిసరాల పరిశుభ్రతతోనే కార్మిక కుటుంబాలు ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. కృషిభవన్‌లో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్మికులందరిచే స్వచ్ఛ పక్వాడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి రమేష్, ఎస్ఓటూ జీఎం రవీందర్, ఎఎస్ఓ కరుణాకర్, డీజీఎం పర్సనల్ ఎన్‌వీరావు, ఓసీపీ–3 డీజీఎం బండి వెంకటయ్య, పీఈ దుర్గాప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ రాముడు, సీనియర్ పీఓ చంద్రమౌళితో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే జీడీకే–7ఎల్ఈపీ గనిలో స్వచ్ఛ పక్వాడ నిర్వహించారు. కార్యక్రమంలో గని మేనేజర్ నర్సింహారావు, ఎస్ఎస్ఓ జానకిరాం, సేఫ్టీ అధికారి రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజానికి కృషి

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): కాలుష్య రహిత సమాజం కోసం సింగరేణి ఉద్యోగులు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా జీఎం కొండయ్య కోరారు. భూపాలపల్లి ఏరియాలో కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండవ రోజు స్వచ్ఛ పక్వాడను చేపట్టారు. ఏరియాలోని కేటీకే 1వ గనిలో పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించగా, సుభాష్ కాలనీలోని స్కౌట్ డెన్‌లో సింగరేణి అధికారులు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణివ్యాప్తంగా హరితహారం కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియాలో అత్యధికంగా 13 లక్షల మొక్కలను నాటడం, పంపిణీ చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం పద్మనాభరెడ్డి, ఏరియా పర్సనల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

గుర్తింపు సమరం

సీఐటీయూను గెలిపించాలి

గోదావరిఖని (పెద్దపల్లి జిల్లా): సింగరేణిలో అక్టోబర్ 5న జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి కోరారు. మంగళవారం జీడీకే–11వ గనిపై ఏర్పాటు చేసిన గేట్‌మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అవకాశవాద సంఘాలను ఓడించాలన్నారు.

సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నామని, 6వ వేతన ఒప్పందంలో మూడు ఇంక్రిమెంట్లు సాధించి పెట్టామని తెలిపారు. కొన్ని సంఘాలు కోట్ల రూపాయలు కుమ్మరించి మరోసారి కార్మికులను మోసం చేయడానికి వస్తున్నాయని, అలాంటి సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సీఐటీయూను ఆదరించి గెలిపిస్తే మరిన్ని హక్కులు సాధిస్తామన్నారు. ఈ గేట్‌మీటింగ్‌లో ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉద్దెమారి కనకయ్య, గోపగాని మల్లయ్య, ఎం.రామన్న, ఆనందం, టి.రాజేశం, ఎస్.కొమురయ్య, జి.మొగిళి, చంద్రయ్య, పి.మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనే ధ్యేయం

ట్యూబస్ అధ్యక్షుడు కామిని రాజేశం

రామగిరి(సెంటినరీకాలనీ): కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పాటు చేసిన యూనియన్ తెలంగాణ బహుజన ఎంప్లాయీస్ యూనియన్ మాత్రమేనని ఆ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కామిని రాజేశం అన్నారు. మంగళవారం ఆర్జీ–3 డివిజన్‌లోని ఓసీపీ–2 ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యూనియన్ కేవలం తమ స్వప్రయోజనాల కోసమే పాటు పడిందని కార్మికుల పక్షాన ఏనాడు పని చేయలేదన్నారు. సమావేశంలో నాయకులు నూనె రాజేశం, కండె రాజన్న, శంకర్‌తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మెరుగైన వేజ్ బోర్డు సాధిస్తాం

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

రెబ్బెన(ఆసిఫాబాద్): బొగ్గు గని కార్మికులకు ప్రయోజనం చేకూరే రీతిలో మెరుగైన వేజ్‌బోర్డును సాధించి తీరుతామని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి ఏరియా లోని కైరిగూడ ఓసీపీలో హెచ్ఎస్ఎం ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 10వ వేజ్ బోర్డులో మెరుగైన ఒప్పందం కోసం 8 దఫాల చర్చలు జరిపామన్నారు. పెన్షన్‌తో పాటు సీఎంపీఎఫ్ నిధిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణలో భాగంగా యాజమాన్యం 7 రోజుల పనిదినాల ప్రవేశపెట్టే యోచనలో ఉందని దాన్ని హెచ్ఎంఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. అలాగే సింగరేణిలో పని చేస్తూ అన్‌ఫిట్ అయిన ఆపరేటర్లు, మైనింగ్ సర్దార్లు ఇతర టెక్నికల్ సిబ్బందికి సూటబుల్ జాబ్ ఇప్పించటంలో టీబీజీకేఎస్, ఏఐటీయూసీలు పూర్తిగా విఫలం అయ్యాయని అన్నారు. పదోన్నతితో పాటు కార్మికుల ఇంక్రిమెంట్ సైతం అందేలా కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు అన్ని యూనియన్లకు గుర్తింపు అవకాశం కల్పించిన కార్మికులు ఒక్కసారి హెచ్ఎంఎస్‌కు అవకాశం కల్పించాలని కోరారు. సుమారు 60 మంది కార్మికులు హెచ్ఎంఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కేంద్రకమిటీ నాయకులు మణిరాంసింగ్, జీవన్‌జోయల్, ఓజియార్, సుదర్శన్, అబ్దుల్ ఖాదర్, అమానుల్లాఖాన్, రీజియన్ నాయకులు గద్దల సత్యనారాయణ, మధాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

హలో సాక్షి..
కాటారం : 9494784542,
కాళేశ్వరం : 9885896986,
మల్హర్ : 9885388383,
మహాముత్తారం : 9666929757,
పలిమెల : 9441731235,
మహదేవపూర్: 8008252171
9440660202

సాక్షి జయశంకర్
మన కాటారం
బుధవారం I ఆగస్టు I 30 I 2017

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?



నిర్లక్ష్యంగా వదిలేసిన మంచినీటి పథకం స్టార్టర్

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నిమ్మగూడెం గ్రామంలో ప్రజలకు తాగునీరందించే పథకానికి కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. దానికి సంబంధించిన మోటర్‌కు కరెంటును సరఫరా చేసే స్టార్టర్ బాక్సును బురదలో నిర్లక్ష్యంగా వదిలి వేశారు. దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారు.

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

మూగబోయిన మీనా ప్రపంచం

- సిగ్నల్ లేకపోవడంతో ప్రసారాలకు అంతరాయం
- విద్యార్థులకు దూరమైన రేడియో పాఠాలు

మహాముత్తారం: పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందించేందుకు ప్రవేశపెట్టిన 'మీనా ప్రపంచం' ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు సరిగ్గా అందడం లేదు. పిలలకు విషయం సులభంగా అర్థమయ్యేలా, వారి మనసులో చెరగని ముద్రవేసేలా, వ్యక్తిత్వాన్ని పెంపొందించేలా చేపట్టిన ఈ రేడియో పాఠశాల కార్యక్రమం గతేడాది వరకు వివిధ కార్యక్రమాలు సజావుగా ప్రసాయమయ్యాయి. ఉపాధ్యాయులు లేని చోట రేడియో పాఠాలతో కొంత మేలు జరిగేది. ఈ ప్రచారాలు క్రమం తప్పకుండా వినటం వల్ల విద్యార్థుల భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, భాషా ఉచ్ఛరణల్లో ఎంతో పరిణితి కనిపించింది. చదువులో వెనుకబడిన పిల్లల్లో కూడా చక్కని మార్పు వచ్చేది. గణితం, ఆంగ్లం, పరిసరాల వంటి కీలకమైన అంశాల్లో పట్టు సాధించేవారు. ఈ విద్య సంవత్సరం ప్రారంభమైనప్పటి మండలంలోని అటవీ గ్రామాలైన నిమ్మగూడెం, కనుకునూర్, సింగారం, యామన్‌పల్లి, జీలపల్లి, మాదారం, పోలారం, యత్నారం, ములుగుపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో సిగ్నల్ లేక మరి కొన్ని పాఠశాలల్లో రేడియోలు చెడిపోయి రేడియా ప్రసారాలు విద్యార్థులకు దూరం అయ్యారు.



పాఠశాలలోని రేడియో

ఏయే రోజుల్లో..

సోమవారం నుంచి శుక్రవారం వరకు మీనా ప్రపంచం ప్రసారాలు ఉంటాయి. 6, 7, 8 తరగతుల (11 నుంచి 14 ఏళ్లలోపు బాలబాలికల)కు ఇవి రూపొందించారు. ఒక్కో విభాగం 11.15 గంటల నుంచి 12.00 గంటల వరకు కొనసాగిస్తూ విద్యా సంవత్సరంలో 120 భాగాలుగా ప్రసారం చేస్తారు.

మండలంలో ఇదీ పరిస్థితి

మండలంలో 51 పాఠశాలల్లో 2612 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. మీనా ప్రపంచం ప్రసారాలు జరిగే సమయంలో ఒక్కొక్కసారి సిగ్నల్ అంతరాయం ఏర్పడటంతో విద్యార్థులు గజిబిజి అవుతూ ఇందుకోసం కేటాయించిన తరగతి సమయం రోజూ వృథా అవుతుంది. అయితే ఇదే విషయమై ఇన్‌చార్జి ఎంఈఓ రాజమోహన్‌ను వివరణ కోరగా కొన్ని పాఠశాలల్లో ప్రసారాలకు అంతరాయం కలిగింది వాస్తవమేనన్నారు.

క్విజ్ బాగుంటుంది...



మీనా ప్రపంచం ద్వారా క్విజ్, వివిధ పాత్రలు చెప్పే కథలు బాగున్నాయి. రోజు ఉపాధ్యాయులు బోధించే పాఠాలతో పాటు రేడియో వింటుంటే ఎంతో ఆసక్తి కలిగేది. ఈ కార్యక్రమంలో చెప్పే విషయాలు బాగా అర్థమవుతున్నాయి.**–రాంచరణ్, 5వ తరగతి**

న్యూస్ బాక్స్

టీఆర్ఎస్ బీసీ సెల్ మండల కమిటీ నియామకం

కాటారం: టీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల కమిటీని ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు మంగళవారం నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు సంతోషం శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా బయ్యగాని రాజు, ఉపాధ్యక్షుడిగా జోడు అశోక్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. అనంతరం నూతన ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుడిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తైనేని సతీశ్, మహిళా అధ్యక్షురాలు అయిత శకుంతల, ధన్వాడ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, ఉపాధ్యక్షులు కొట్టె శ్రీహరి, పంతకాని సద్వలి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తొంబర్ల ప్రసాద్ తదిరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేస్తున్న హెచ్‌ఎం

మహదేవపూర్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం మహదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉత్తమ క్రీడాకారులకు శాలువలతో సన్మానం చేసి జ్ఞాపికలను, నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గత విద్యాసంవత్సరంలో పాఠశాల తరుపున జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొన్న రేగ భిక్షపతి, రైనేని కుమార్, రాజేష్ కుమార్, ఆలం ప్రవీన్, అచ్చ అంజయ్యలను శాలువలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు అడుప రాజయ్య మాట్లాడుతూ మారుమూల అటవీ గ్రామాలకు చెందిన విద్యార్థులు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.అనంతరం పీడీ రాజయ్యను అభినందించారు. అంతకు ముందు క్రీడా దినోత్సవం సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు భారతీ, మడ్క మధు, సర్ధార్‌సింగ్, కుమార్, ఉమామహేశ్వర్, విరాట్, సక్కారాం, రాజునాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

'అభివృద్ధిని అడ్డుకోవడానికి కుట్ర'

కాటారం: మంథని నియోజకవర్గంలో టీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే పుట్ట మధు చేపడుతున్న అభివృద్ధి పనులను జీర్ణించుకోలేక మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అడ్డుకోవడానికి కుట్ర ప్రయత్నాలు చేస్తున్నారని పీఏసీఎస్ చైర్మన్ తుల్సెగారి శంకరయ్య, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేడిగడ్డ ప్రాజెక్ట్, బ్యారేజ్ నిర్మాణ పనులు ముందుకు సాగకుండా శ్రీధర్‌బాబు అన్ని విధాల కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. నేడు పెద్దపల్లి జిల్లా సెంటనరీకాలనీలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి సమావేశంలో టీఆర్ఎస్ పార్టీ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి భూపెల్లి రాజు, మహిళా అ.ధ్యక్షురాలు అయిత శకుంతల, పట్టణ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు, ధన్వాడ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, నాయకులు ముంత రవి, సీకటి సురేశ్, ఇప్పలపల్లి లక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

'ఆదర్శ'లో తెలుగు భాషా దినోత్సవం

కాటారం: ప్రపంచ తెలుగు భాషా దినోత్సవం, ప్రపంచ క్రీడా దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యాసంస్థలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనం, ప్రాముఖ్యత గూర్చి వివరించారు. విద్యార్థులచే తెలుగు భాషా ప్రాముఖ్యత ప్లకార్డులను ప్రదర్శింపజేశారు. అనంతరం తెలుగు భాషపై విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. విద్యార్థులు స్పోర్ట్స్ డే ఆకారంలో కూర్చొని ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పలువురు వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యాసంస్థల అధినేత జనగామ కార్తీక్ రావు, డైరెక్టర్ కృషిత, ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, బీఏ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న కొంగలవాగు



కొంగలవాగును దాటుతున్న ప్రజలు

మహదేవపూర్: గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మహదేవపూర్ మండలంలోని బెగులూరు–సూరారం గ్రామాల మధ్య గల కొంగలవాగు మంగళవారం ఉధృతంగా ప్రవహించడంతో కొన్ని గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రతాపగిరిగుట్టపై నుంచి వరదనీరు రావడంతో కొంగలవాగు ప్రవాహం పెరిగింది. దీంతో మండల కేంద్రంలోని కళాశాలకు, పాఠశాలలకు, వివిధ పనులపైన మండల కేంద్రానికి వచ్చే వారు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ బస్సు, ప్రైవేటు వాహనాలు నిలిచిపోయాయి. మేడిగడ్డ బ్యారేజీ పనులకు సామగ్రిని చేరవేసే వాహనాలు ఆగిపోయాయి. బ్యారేజీ వద్ద విధులు నిర్వహించడానికి వేళ్లే అధికారులు, ఉద్యోగులు విధులకు హాజరుకాలేకపోయారు. కొంగల వాగుపైన పైపుకల్వర్టు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

లోకల్ వాయిస్

పంచాయతీ కార్యదర్శులను నియమించాలి



మహాముత్తారం: మండలంలో 12 గ్రామ పంచాయతీలకు ఇద్దరు కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. వీరు ఒకరు 5, ఒకరు 7 గ్రామ పంచాయతీలు చూస్తున్నారు. ఇన్‌చార్జి కార్యదర్శులతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శులను నియమించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. **– రూపానాయక్, పెగడపల్లి**

న్యూస్ బాక్స్

సెప్టెంబర్ 3న వినాయక నిమజ్జనం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి ఆలయంలో ఈనెల 25న ఘనంగా వినాయక విగ్రహాన్ని ప్రత్యేక పూజలతో ప్రతిష్ఠించిన విషయం విధితమే. తొమ్మిది రోజులు పాటు విశేష పూజలందుకుంటున్న గణనాథున్ని సెప్టెంబర్ 3న త్రివేణి సంగమ గోదావరిలో నిమజ్జనం చేస్తున్నట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు.

ఈజీఎస్ సిబ్బందికి అవగాహన సదస్సు

మహాముత్తారం: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఈ జీఎస్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో కూలీలకు బ్యాంకు ఆధార్ అనుసంధానంతో పాటు చేసిన పనులను శాట్‌లైట్ ద్వారా వెరిఫికేషన్ చేయడం, పెండింగ్ పనులను పూర్తి చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని సర్క్యూలర్ జారీ చేసినట్లు ఏపీఓ రాజయ్య తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఎంపీడీఓ వై. భాస్కర్‌రావు, టీసీఎస్ వేణు, డీబీటీ కోఆర్డినేటర్ వివిధ గ్రామాలకు చెందిన ఫీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అంబట్‌పల్లి పీహెచ్‌సీకి వైద్యుడి నియామకం

సాక్షి ఎఫెక్ట్..

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్త్రీవైద్య నిపుణురాలిని జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి నియమించారు. మంగళవారం డాక్టర్ శిరిషా అంబట్‌పల్లి పీహెచ్‌సీలో బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 23న 'ప్రభలుతున్న వ్యాధులు-పత్తాలేని వైద్యులు' అన్న శీర్షికన 'సాక్షి'లో ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. అంబట్‌పల్లితో పాటు పలిమెలకు కూడా డాక్టర్ వంశీకృష్ణను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు

మహదేవపూర్: మహదేవపూర్ మండలం బోమ్మాపూర్ గ్రామంలో భూతగాదాల కారణంగా తమ్ముడిపై దాడి చేసిన అన్నపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. బొమ్మాపూర్ గ్రామానికి చెందిన చీర్ల చంద్రశేఖర్‌రెడ్డి, అన్న చీర్ల పోచిరెడ్డి ఉమ్మడి ఆస్తి పంపకాల వద్ద జరిగిన వివాదంలో తమ్ముడిపై దాడి చేసిన పోచిరెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లు

మహదేవపూర్: మండలంలోని సూరారంలో మంగళవారం తెల్లవారుజామున రత్న రవీందర్‌రెడ్డికి చెందిన ఇల్లు కూలిపోయింది. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న ముసురువానతో పెంకుటిల్లు గోడలు నాని కూలిపోయాయి. ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని రవీందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

పొంచి ఉన్న ప్రమాదం..

మహాముత్తారం: మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి అయిన కొర్లకుంట సమీపంలో 11 కేవీ విద్యుత్ స్తంభం గత కొన్ని రోజులుగా వంగి ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి వంగిన స్తంభాన్ని సరిచేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



పండితుల ప్రమోషన్లకై పోస్టుకార్డు ఉద్యమం

- ఆర్‌యూపీపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య


పోస్టుకార్డులను ప్రదర్శిస్తున్న భాషా పండితులు

కాటారం: భాషా పండితుల ప్రమోషన్ల ప్రక్రియను సీఎం కేసీఆర్ దృష్టికి పోస్టుకార్డుల ద్వారా తీసుకెళ్లే విధంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్(ఆర్‌యూపీపీ) ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో పని చేస్తున్న భాషా పండితులు సీఎంకు పోస్టుకార్డుల ద్వారా సమస్యను విన్నవించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య మాట్లాడుతూ భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రమోషన్లు ఇవ్వకుండా వివక్ష చూపుతుందని ఆరోపించారు. భాషా పండితుల పోస్టులు భాషా పండితులకే చెందే విధంగా ప్రభుత్వం జారీ చేసిన జీఓ 17, 18 ఉత్తర్వులను అమలుపర్చకపోవడం శోచనీయమన్నారు. సీపీఎస్ విధానం ఉద్యోగుల పాలిట మరణశాసనంగా తయారైందని, వెంటనే రద్దు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే ప్రపంచ తెలుగు మహాసభలను బహిష్కరించి రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రతాప్, జిల్లా అదనపు కార్యదర్శి బి.నర్సింహస్వామి, రాష్ట్ర ప్రతినిధి ఏ.అశోక్, భాషా పండితులు పాల్గొన్నారు.

మేడారం జాతర మార్గాన్ని పరిశీలించిన పోలీసులు


రహదారిని పరిశీలిస్తున్న డీఎస్పీలు

కాటారం/మహాముత్తారం: తెలంగాణ మహాజాతరగా పేరుగాంచిన మేడారం జాతర రానున్న ఫిబ్రవరిలో నిర్వహించనున్న నేపథ్యంలో ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కాటారం నుంచి యామన్‌పల్లి, పెగడపల్లి, సింగారం మీదుగా కాల్వపల్లి వరకు వెళ్లేరోడ్డును కాటారం, ములుగు డీఎస్పీలు కేఆర్‌కే ప్రసాద్ రావు, దక్షణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు పరిశీలించారు. రహదారి పరిస్థితి, రహదారి వెంట గల గ్రామాల వివరాలను సేకరించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల రాకపోకలు, మళ్లింపు తదితర అంశాలపై చర్చించారు. వాహనాలను నియంత్రించడం కోసం ఎక్కడెక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలనే విషయమై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిసింది. వారివెంట కాటారం, మహదేవపూర్, భూపాలపల్లి సీఐలు శంకర్‌రెడ్డి, రమేశ్, వేణు, ఎస్సైలు ఉన్నారు.

విద్యుత్ చౌర్యం కేసులో ఒకరి అరెస్ట్

కాటారం: విద్యుత్‌చౌర్యం కేసులో మండలంలోని విలాసాగర్‌కు చెందిన తిప్పిరి రవీందర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ట్రాన్స్‌కో విజిలెన్స్ ఎస్సైలు పి.వి.చారి, బి.పర్శురాములు ఒక ప్రకటనలో తెలిపారు. రవీందర్ ఇంటికి సంబంధించిన విద్యుత్ బకాయిలు చెల్లించనందున గతంలో ట్రాన్స్‌కో అధికారులు సర్వీస్‌ను నిలిపివేశారు. కాగా గత జనవరిలో అధికారులు దాడులు నిర్వహించగా రవీందర్ అక్రమంగా విద్యుత్‌ను వినియోగించుకుంటున్నట్లు అధికారులు గుర్తించి కేసు నమోదు చేశారు. మొదటి కేసుగా భావించి జరిమానా విధించి కేసు కొట్టివేశారు. గత నెల 26న అధికారులు తనిఖీ చేయగా మళ్లీ అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు పలు విద్యుత్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేశారు. మంగళవారం నిందితుడిని విజిలెన్స్ సీఐ శ్రీనివాస్ పర్యవేక్షణలో రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

కాటారం: మండలంలోని చిద్నెపల్లి పరిధిలోని ప్రతాపగిరికి చెందిన చెన్నూరి మల్లక్క కుటుంబాన్ని మంగళవారం మండల టీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబానికి ఖర్చుల నిమిత్తం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి రూ.1500 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తైనేని సతీశ్, మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీహరి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చెన్నూరి అశోక్, చల్ల జక్కిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు


దీపాలంకరణ చేస్తున్న మహిళలు

మల్హర్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని కొయ్యూర్ హనుమాన్ టెంపుల్ ఆవరణలో ప్రతిష్ఠించిన వినాయకుడికి మహిళలు శివలింగం ఆకారంలో దీపాలంకరణ చేసి పూజలు నిర్వహించారు. కొయ్యూర్ పోలీస్‌లు పూజలో పాల్గొన్నారు. ఏఎస్సై షరీఫ్, పోలీస్ సిబ్బందితో పాటు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

పేరు:కల్వల సతీష్, వ్యవసాయశాఖ అధికారి, మహాముత్తారం.
అంశం: వ్యవసాయశాఖ సేవలు



మహాముత్తారం:

ప్రశ్న: మండలంలో వ్యవసాయ సేవలు ఎలా కొనసాగుతున్నాయి?

జవాబు: మండలంలో ఇద్దరు ఏఈఓలు పనిచేస్తున్నారు. వీరు మండలంలోని వివిధ గ్రామాల్లో రోజు పర్యటించి రైతులు వేసిన పంటలను పరిశీలించి ఆ పంటల సంరక్షణపై సలహాలు సూచనలు అందిస్తున్నారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని ఎకరాల సాగుభూమి ఉంది?

జవాబు: మండలంలో 12 గ్రామ పంచాయతీల్లో 15 వేల ఎకరాల సాగుభూమి ఉంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో 6 వేల ఎకరాల్లో పంటలు సాగవుతున్నాయి.

ప్రశ్న: ఏఏ పంటలు ఎన్ని ఎకరాల్లో సాగవుతున్నాయి?

జవాబు: 9 వేల ఎకరాల్లో పత్తి, 6 వందల ఎకరాల్లో అపరాలు, 6 వేల ఎకరాల్లో వరి సాగవుతుంది.



ఇల్లా.. చెరువా..?



ములుగు రూరల్: మంగపేట మండలంలోని రమణక్కపేట ఎస్సీ కాలనీలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నవర్షానికే వర్షపు నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక వర్షపు నీరు ఇబ్బందిగా మారిందని, అధికారులు స్పందించి డ్రెయినేజీలు ఏర్పాటు చేయాలి.

– ఇంద్రారపు లక్ష్మణ్, రమణక్కపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9959916565

అస్తవ్యస్తంగా డ్రెయినేజీలు

- చినుకుపడితే చిత్తడవుతున్న రోడ్లు
- నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తి
- రోగాల బారిన ప్రజలు
- పట్టించుకోని జీపీ అధికారులు





బండారుపల్లిలో డ్రెయినేజీలు లేక నిలిచిన మురుగునీరు, నీరు చేరి బురదమయమైన రోడ్డు

ములుగు రూరల్:

మండలవ్యాప్తంగా గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో చిన్న పాటి వర్షానికే రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. వర్షపు నీటితో పాటు కాల్వల్లోని మురుగు నీరంతా ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బండారుపల్లి, జగ్గన్నపేట, జీవంతరావుపల్లి, దేవగిరిపట్నం, అబ్బాపురం, జం గాలపల్లి గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో ఈ తీవ్రత దారణంగా ఉంది. జీపీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో కాలనీలన్నీ కంపు కొడుతున్నాయి. ము రుగునీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

నిధులు ఉన్నా ఫలితం సున్నా..

14వ ఆర్థిక ప్రణాళిక కింద గ్రామపంచాయతీలకు నిధులు విడుదలయ్యాయి. వీటితో డ్రెయినేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని, సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా దోమల మందు పిచికారీ చేయాలని ఆదేశాలు ఉన్నా గ్రామాల్లో ఇది అమలు కావడం లేదు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతోనే పంచాయతీ సిబ్బంది పారిశుధ్యాన్ని పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోని సమస్యను పరిష్కరించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు..



మురుగునీరు బయటికి వెళ్లే మార్గం లేకపోవడంతో నీళ్లు నిల్వ ఉంటున్నాయి. దీంతో వర్షం కురిసినపుడు ఇళ్లలోకి మురుగు నీరు చేరుతోంది. సర్పంచ్, పంచాయతీ సిబ్బంది పట్టించుకోవ డం లేదు. దోమలు వ్యాపించి జ్వరాలు వస్తున్నాయి. పిల్లలు రాత్రుళ్లు నిద్ర పోవడం లేదు.

– కొండబోయిన సమ్మక్క, జీవంతరావుపల్లి

రోడ్లన్నీ బురదమయం



గ్రామంలో మురుగుకాల్వలు లేక డ్రెయినేజీ నీరంతా రోడ్లపైకి చేరుతోంది. దీంతో రోడ్లన్నీ బురదమయమై పాదచారులు, వాహనదారులు జారీ పడిపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్లు, డ్రెయినేజీలకు మరమ్మతు చేపట్టాలి.

–అక్కల యుగంధర్, బండారుపల్లి

శిక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలి



శిక్షణ కేంద్రంలోని పొయ్యిలను పరిశీలిస్తున్న పీఓ

ఏటూరునాగారం: ఐటీడీఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4 నుంచి ఫారెస్టు బీట్ ఆఫీసర్స్ అభ్యర్థులకు 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీడీఏ పీఓ చక్రధర్‌రావు తెలిపారు. శిక్షణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను పీఓ ఆదేశించారు. మంగళవారం మండలకేంద్రంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ) కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. నిరుద్యోగ యువతీ, యువకులకు వేర్వేరుగా వసతి, భోజనం, శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నిరుద్యోగులకు 45 రోజుల పాటు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట ఏపీఓ వసంతరావు, అకౌంట్స్ మేనేజర్ లాల్‌నాయక్, జేడీఎం కొండల్‌రావు ఉన్నారు.

ఎస్సీ విద్యార్థులకు వసతిగృహాలు ఏర్పాటు చేయాలి

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

ములుగు: ఎస్సీ విద్యార్థులకు వసతిగృహాలు ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్‌ఎఫ్‌ఐ) జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి సాగర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించి జాతీయ రహదారిపై రాస్తరోకో నిర్వహించారు. ములుగు డివిజన్ కేంద్రంలో ఏజెన్సీ గ్రామాల ఎస్సీ విద్యార్థులకు సెల్ఫ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వసతి లేక విద్యార్థులు చదువులకు దూరవుతున్నారన్నారు. హాస్టల్ ఏర్పాటు చేసే వరకు బీసీ హాస్టళ్లలో ఎస్సీ విద్యార్థులకు వసతి కల్పించాలన్నారు. వెంకటాపురం మండల కార్యదర్శి సుమన్, ప్రవీన్, రాకేష్, సరేష్, రాజేష్, శశి, దిలీప్, సాయిప్రకాశ్, రజిత, రమ్య, సింధూ పాల్గొన్నారు.

జోనల్ స్థాయి క్రీడలకు విద్యార్థినులు ఎంపిక



జోనల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

ఎస్ఎస్‌తాడ్వాయి: మండలంలోని ఊరట్టం తెలుగు మీడియం గిరిజన ఆశ్రమ పాఠశాలకు విద్యార్థినులు జోనల్‌స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీజీ హెచ్‌ఎం కల్తి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఇటీవల ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన కృష్ణవేణి, వరలక్ష్మీ, మౌనిక, యానక, అరుణ, శ్రావణి, అసిత, పుష్పలత, ధనలక్ష్మీ, సుమలత, నిలవేణి, రాజేశ్వరీ, పల్లవి, మహేశ్వరీ, భువనేశ్వరీ మధులత, శ్రీవాణిబేబి, కీర్తిప్రియ ఎంపికైనట్లు వివరించారు. విద్యార్థినులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

లోకల్ వాయిస్

బ్లీచింగ్ ప్రక్రియ చేపట్టాలి



ఏటూరునాగారం: చిన్నబోయినపల్లి గ్రామలో పారిశుధ్య నిర్వహణ సరిగా లేదు. దీంతో దోమలు వ్యాపిస్తున్నాయి. దోమ కారణంగా ప్రజలు రోగాలు బారిన పడుతున్నారు. అధికారులు నాయకులు పట్టించుకోవడం లేదు. పంచాయతీ అధికారులు బ్లీచింగ్ ప్రక్రియ చేపట్టాలి. కాల్వలు సక్రమంగా లేవని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

–వరప్రసాద్, చిన్నబోయినపల్లి

కల్వర్టులు నిర్మించాలి



ఏటూరునాగారం: గోగుపల్లి, శివాపురం గ్రామాలకు వెళ్లే దారిలో శిథిలమైన కల్వర్టులను తిరిగి నిర్మించాలి. వర్షాలు బాగా కురిస్తే ఊర్లో నుంచి బయటకు వెళ్లలేకుపోతున్నాం. వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఎదురవుతోంది. కనీసం రోగులను ఆస్పత్రులకు తరలించలేకపోతున్నాం. ఐటీడీఏ అధికారులు స్పందించి కల్వర్టులు నిర్మించాలి.

– పెంచుకుల లక్ష్మినారాయణ, శివాపురం

సమాచారం

ములుగు: మండలకేంద్రంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ సేవలు ఉంటాయి. ఎమర్జెన్సీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఓపీలో ముగ్గురు, వార్డు డ్యూటీలో ఒక డాక్టర్ అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో మంగళవారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు మంగళవారం గ్యాస్ సరఫరా ఉంటుంది. ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట మండల వినియోగదారులకు సరఫరా ఉంటుంది. బుకింగ్ కోసం వినియోగదారులు 9666012345కి ఇతర సమస్యల కోసం కార్యాలయంలో సంప్రదించాలి.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో





జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
జయజానకీ నాయక
మేయర్ రంగా (వ‌ప్రా)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

గంగపుత్రులకు చేపపిల్లలు పంపిణీ చేయాలి

మంగపేట: మండలంలోని గంగపుత్ర (బెస్త) కులస్తుందరికీ ప్రభుత్వం చేపపిల్లలను పంపిణీ చేయాలని గంగపుత్ర(బెస్త) సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాటూరి ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద మంగళవారం ఆసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న గంగపుత్రులతో మత్స్య సహకార సొసైటీలు ఏర్పాటు చేయించి ఉపాధి కల్పించాలని కోరారు. మురళి, కొంకతి సాంబశివరావు, రమేష్, వీరస్వామి కోటేశ్వరావు, మల్లిఖార్జున్, మునిగెల పురుశోత్తం, చట్ట చంద్రరావు, ధర్మరాజు నరేష్, మంచర్ల సమ్మయ్య, మునిగెల కృష్ణ పాల్గొన్నారు.

'మాల,మాదిగల మధ్య చిచ్చు'

ఎస్ఎస్‌తాడ్వాయి: మాల, మాదిగాల మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిచ్చుపెడుతున్నాయని ఆసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రభాకర్ అన్నారు. మంగళవారం తాడ్వాయి మండలకేంద్రంలోని తెలంగాణ మలమహానాడు జిల్లా అధ్యక్షుడు పసూల ఆశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వార్థ రాజకీయ నాయకులు ఉనికి కాపాడుకునేందుకు దళితుల మధ్య చిచ్చు పెడుతూ వర్గీకరణను లేవనెత్తున్నారని ఆరోపించారు. వైస్ ఎంపీపీ బుర్రి అరుణశంకర్, డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల యాకుబ్, మాజీ ఎంపీటీసీ దనూక నర్సింగారావు, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబయ్య, నాయకులు బండారి చంద్రయ్య, రాములు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి మెమో జారీ

మంగపేట: మండలంలోని కమలాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో మూత్రశాలల మరమ్మతులకు కేటాయించిన సర్వశిక్షా అభియాన్ నిధుల దుర్వినియోగంపై హెచ్ఎం పొదెం కేశవరావుకు మండల ఇన్‌చార్జి హెచ్ఎం లకావత్ రాజేష్‌కుమార్ మెమో జారీ చేసిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. రూ. 50 వేల నిధులు దుర్వినియోగమైనట్లు సమాచారం.

జంగాలపల్లి మత్స్య సంఘం ఎన్నిక

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి మత్స్య సంఘం ఎన్నిక మంగళవారం నిర్వహించారు. సంఘంలో నాలుగు వందల మంది సభ్యులు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేగుల ఓదెలు, ఉపాధ్యక్షుడిగా మాడబోయిన కట్టయ్య, కార్యదర్శిగా తుమ్మల సాంబయ్య , డైరెక్టర్లుగా రేగుల చంద్రయ్య, డ్యాగల సారయ్య, నూనె సాంబయ్య, సభ్యులుగా మొగిళి, పోషాలు, రామలింగం ఎన్నికయ్యారు.



పాఠశాల దారిని బాగుచేసేదెవరు

ములుగు: మిషన్ భగీరథ పనుల్లో భాగంగా పైప్‌లైన్ కోసం మండలంలోని ముద్దునూరుతండా ప్రభుత్వ పాఠశాల ముందు అధికారులు గుంతలు తీశారు. గ్రామస్తులు వ్యతి రేకించడంతో రామచంద్రాపురం సమీపంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక భాగంలో స్థలం కేటాయించారు. దీంతో పాఠశాల ఎదుట తీసిన గోతిని పూడ్చకుండా కాంట్రాక్టర్ వెళ్లిపోయారు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

జాగృతి ఆధ్వర్యంలో బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న నాయకులు

ములుగు: తెలంగాణ జాగృతి యువత విభాగం నియోజకవర్గ కన్వీనర్ అన్న తిరుపతి, కో–కన్వీనర్ నక్క రాజుల ఆధ్వర్యంలో ములుగు పట్టణంలోని సఫాయివాడలో మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. కాలనీకి చెందిన కోలెపాక రజినికాంత్ భార్య రజిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు. జాగృతి నాయకులు రెడ్డి రఘు, పడిదెల ప్రభు, ఇప్పకాయల సదానందం, నక్క కిరణ్, అలువాల సదయ్య, మహ్మద్ జావిద్‌తో పాటు కాలనీ వాసులు పొరునందుల స్వామి, పొరునందుల రజిత, ఎంపెల్లి భాగ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు కుప్ప కూలిన ఇల్లు



ఇంటిని పరిశీలిస్తున్న ఎంపీటీసీ సాయిదేవి

వాజేడు: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మంగళవారం మండలపరిధిలోని కొప్పుసూరు గ్రామానికి చెందిన సుద్దపల్లి నర్సింహారావు ఇల్లు కుప్పకూలింది. మూడు రోజుల పాటు పడిన వర్షాలకు నేల జలువారడంతో ఇల్లు కూలిపోయిందని బాధితులు వాపోయారు. అప్రమత్తంగా ఉండడంతో ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. ఇంట్లో ఉన్న సామగ్రి పాడయ్యింది. ఎంపీటీసీ బత్తుల సాయి దేవి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ధర్నాను విజయవంతం చేయాలి

మంగపేట: సీపీఎస్ రద్దుకోసం సెప్టెంబర్ ఒకటిన జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌పీఎస్‌ఈపీ మండల శాఖ అధ్యక్షుడు నాగేందర్ కోరారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీఎస్‌పీఎస్‌ఈపీ నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ ఒకటి చీకటి దినంగా పాటిస్తు జిల్లా కేంద్రంలో నిర్వహించే ధర్నాకు ఉద్యోగులు హాజరుకావాలన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

వెంకటాపురం(కె): రాష్ట్రంలోని రైతుల సమస్యలను పరిష్కారించాలని బీజేపీ జాతీయ నాయకులు పోలుసాని మురళీధర్‌రావు, రాష్ట్ర నాయకులు కుంజా ధర్మారావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో మండల అధ్యక్షుడు సంకా హేమసుందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 6న భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో జరిగే రైతు పంచాయతీ సమావేశానికి అధిక సంఖ్యలో రైతులు హాజరై సమావేశాన్ని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. గుండు వీరయ్య, జాడి వెంకట్, జల్లిగం పల లక్ష్మిపతి, మద్దుకూరి సుబ్బారావు, తాడిచెట్టు రాజన్న, అడ్డూరి నర్సింహారావు తదితరులు ఉన్నారు.

పోస్టాఫీసు వద్ద పింఛన్లు ఇవ్వొద్దు

ఏటూరునాగారం: మండలకేంద్రంలోని పోస్టాఫీసు వద్ద పింఛన్లు ఇవ్వద్దని, దీంతో లబ్ధిదారులు మురుగుకాల్వలో పడి గాయాల పాలవుతున్నారని టీడీపీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛన్ కోసం వచ్చే వృద్ధులు, వికలాంగులు గంటల తరబడి రోడ్లపై నిల్చొని వచ్చిపోయే వాహనాల కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఎంపీడీఓ కార్యాలయం, గ్రామ పంచాయతీ ఆవరణలో ఇవ్వాలని ఆయన కోరారు. ఖలీల్‌ఖాన్, గుడ్ల దేవేందర్, నర్సింహారావు, రమేష్, గౌస్‌పాషా, పాల్గొన్నారు.

బంజరుపల్లిని సందర్శించిన సబ్ కలెక్టర్



చిన్నారులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి పంచాయతీ పరిధిలోని బంజరుపల్లి గ్రామాన్ని ములుగు సబ్ కలెక్టర్, ఇన్‌చార్జి డీఈఓ గౌతమ్‌కుమార్ మంగళవారం సందర్శించారు. గ్రామంలో బడీడు పిల్లలు బడికి వెళ్లకుండా ఉండడంతో ఆయన ములుగు సీడీపీఓ విజయలక్ష్మితో మాట్లాడారు. బంజరుపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రీ స్కూల్‌ను ప్రారంభించాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బడీడు పిల్లలను పాఠశాలలకు పంపించాలని తల్లితండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

ములుగు ఎస్సై, ఓదెల వెంకటేశ్

అంశం: డ్రంకెన్ డ్రైవ్, గుట్కాల నివారణకు చర్యలు



ములుగు రూరల్:

ప్రశ్న: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు తగ్గించేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయి?

సమాధానం: డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను తగ్గించేందుకు ప్రత్యేక చర్య తీసుకుంటున్నాం. వారంతం రోజుల్లో సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వారికి అవగాహన కల్పిస్తున్నాం. మద్యం సేవించి వాహనలు నడిపిన వారికి జరిమానా విధిస్తున్నాం. ఈ నెలలో ఇప్పటివరకు 9 కేసులు నమోదయ్యాయి. వారిని కోర్టుల్లో హాజరు పరిచాం.

ప్రశ్న: బహిరంగ ధూమపానం, గుట్కా నివారణ కోసం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

సమాధానం: బహిరంగ ధూమపానంపై ప్రత్యేకంగా దాడులు ఏవి లేవు. కాని పెట్రోలింగ్ సమయంలో బహిరంగ ధూమపానం చేస్తున్న వారికి జరిమానా విధించాం. ఇప్పటివరకు నలుగురికి జరిమానా విధించాం. గుట్కా, అంబర్ నిషేధిత వస్తువులను నివారించేందుకు దాడులు నిర్వహిస్తున్నాం. ఇటీవల మండలకేంద్రంతో పాటు మల్లంపల్లిలో నిల్వ చేసిన గుట్కా, అంబర్‌ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నాం. సమారు.రూ.68 వేల విలుగల ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశాం.

పాఠశాలకు విద్యుత్ మోటారు అందజేత



మోటర్ ను అందజేసిన సర్పంచ్

వెంకటాపురం(కె): మండల పరిధిలోని రామచంద్రాపురం పాఠశాలకు మంగళవారం రూ.16 వేల విలువగల విద్యుత్ మోటార్‌ను మొర్రవానిగూడెం సర్పంచ్ అట్టం సత్యనారాయణ అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం సమయంలో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని దీనిని పరిష్కరించేందుకు మోటార్ అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, కృష్ణారావు, పుష్పవతి, ప్రభాకర్, ఆశోక్, రమణ, సూర్యా, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

అందరి సహకారం అవసరం

ములుగు: అందరి సహకారంతో చెరువుల్లో చేప పిల్లల విడుదల, పెంపకం కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి(డీఎఫ్ఓ) వేణుగోపాల్ అన్నారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు ములుగు, గోవిందరావుపేట, వెంకటాపురం(ఎం) మండలాల పంచా యతీ కార్యదర్శులకు చేపల పెంపకంపై ఆయన అవగాహన కల్పించారు. 100శాతం సబ్సిడీపై జిల్లా వ్యాప్తంగా 678 చెరువుల్లో 2.10కోట్ల పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. ములుగు, గోవిందరావుపేట మండలాల ఎంపీడీఓలు విజయ్‌స్వరూప్, వెంకటయ్య పాల్గొన్నారు.